నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం
17 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల




## జిల్లా కలెక్టరేట్లో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



బాపట్ల,మేజర్న్యూస్: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి కార్యక్రమం శనివారం జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు.తెలుగు జాతి కొరకు ప్రాణాలు అర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ చెప్పారు. నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవడానికి పట్టుదలతో ఉద్యమించారన్నారు. స్వాతంత్రం అనంతరం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని వివరించారు. జాతి అభివృద్ధిని కాంక్షిస్తూ భాష ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని అవిశ్రాంత ఉద్యమం చేశారన్నారు. తెలుగు ప్రజల మనోభావాలు కాపాడటానికే ఆయన నడిపిన ఉద్యమాలు చరిత్రలో నిలిచాయన్నారు. అలాంటి గొప్ప నాయకుల జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభపరిణామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి వై.నర్సారెడ్డి, సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేష్, సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు డివిఎస్ నాగరాజు, పర్యవేక్షకులు జిలాని బాషా,తదితరులు పాల్గొన్నారు.

## 494 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్,మేజర్న్యూస్: నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు 494 వ రోజు దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేశారు.

## వేమూరు వైసీపీ అభ్యర్థిగా వరికూటి అశోక్ బాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వేమూరు అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వరికూటి అశోక్ బాబు రంగంలో దిగనున్నారు. ఈ మేరకు శనివారం పార్టీ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో వరికూటి అశోక్ బాబు పేరును పార్టీ అధిష్టానం ధ్రువీకరించింది.గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన మేరుగ నాగార్జున సంతనూతలపాడు అభ్యర్థిగా వెళ్లడంతో,గత రెండు మాసాల క్రితం వేమూరు నియోజకవర్గ పార్టీ బాధ్యతలను వరికూటి అశోక్ బాబుకు అప్పగించారు.పార్టీ ఆదేశాల మేరకు రెండు నెలలుగా పార్టీ కార్యక్రమాలను విస్తృత పరుస్తూ వైసీపీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేసే పనిలో అశోక్ బాబు సఫలీకృతం కావడంతో,పార్టీ అధిష్టానం వరికూటి అశోక్ బాబుకు రాబోయే ఎన్నికలకు పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది.గత రెండు రోజులుగా అశోక్ బాబు అభ్యర్థిత్వంపై సోషల్ మీడియాలో ఆయన ను మారుస్తున్నారని ప్రచారం జరగడంతో వైసీపీ శ్రేణులలా కొంత నిర్లిప్తత చోటుచేసుకుంది.అయితే ఈ రోజు ప్రకటించిన తుది జాబితాలో అశోక్ బాబు అభ్యర్థిగా ఖరారు కావడంతో నియోజకవర్గ గ్రామాల్లో పార్టీ శ్రేణులు బాణ సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా అశోక్ బాబును ఎమ్మెల్యేగా గెలిపించు కుంటామని పార్టీ శ్రేణులు భావోద్వేగం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాగళం సభను విజయవంతం చేయాలి: నక్క ఆనంద్ బాబు





వేమూరు(భట్టిప్రోలు),మేజర్న్యూస్: తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం చిలక లూరి పేట లో జరిగనున్న ప్రజాగళం బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజ యవంతం చేయాలని మాజీమంత్రి,టిడిపి ప్యోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ఆధ్వర్యంలో నాయకుల,కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో కొద్ది గంటల్లోనే సార్వత్రిక ఎన్నికలకు సంబంధి ంచి ప్రకటన రానున్నదని, రాబోయే ఎన్నికలకు తెలుగు దేశం జనసేన,బిజెపి పార్టీలు కలిసి ఎన్నికల లో పోటీ చేసేందుకు సమా యత్తమవుతున్న సందర్భంగా ఉమ్మడి కార్యాచరణతో ప్రజాగళం సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ,చంద్ర బాబు నాయుడు,పవన్ కళ్యాణ్ కలిసి పాల్గొనే ఈ సభకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.పార్టీ నాయకులు సభకు వెళ్లే ఏర్పాట్లపై మాట్లాడుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపితో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడబోతుందని దిమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వైసిపి అరాచక ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని,అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయాన్ని కృషి చేయాలి అన్నారు.ఎన్నికల్లో గెలవలేమనే భయంతో వైసిపి,ప్రజలను అనేక ప్రలోభాలకు గురి చేస్తుందని విమర్శించారు.ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న చిన్న చిన్న ఉద్యోగులకు డబ్బు, బహుమతులు,తైలాల రూపంలో అందిస్తూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆనందబాబు విమర్శించారు. ఈ సందర్భంగా ప్రజాగళం సదస్సుకు వెళ్లే ఏర్పాట్లపై పార్టీ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు జొన్నలగడ్డ విజయబాబు,జనసేన సమన్వ యకర్త రాజేష్, సోమరౌతు అనురాధ,డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్,మైనేని మురళీకృష్ణ,దండే సుబ్బారావు, వాకా శేషుబాబు,ఎల్లారెడ్డి,గొట్టిపాటి భానుగంగాధర్,శివారెడ్డి,ఎలవర్తి బ్రహ్మానం దం,అమ్మిశెట్టి శ్రీరామ్మూర్తి, చావలి సర్పంచ్ విష్ణుమొలకుల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు),మేజర్న్యూస్: పదోతరగతి పరీక్షలకు సమాయత్త మవుతున్న విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వేమూ ఓరు సిఐ పసుపులేటి రామకృష్ణ తెలియజే శారు. శనివారం చావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజన్ హోప్ హోప్ మిషన్,గ్లోరీ ఆర్ఫన్ హోమ్ వారి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిడ్స్,పాడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమానికి సంస్థ అధినేత హైకోర్టు న్యాయవాది రవీంద్ర అధ్యక్షత వహిం చారు.ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లా డుతూ గ్రామీ ణ ప్రాంత విద్యా ప్రమాణాల పెంపుకు ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు.శ్రద్ధతో చదువుకుని ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు.సంస్థ ఫౌండర్ ఏపీ హైకోర్టు అడ్వకేట్ ఏ రవీంద్రబాబు మాట్లాడు తూ తమ సంస్థ ద్వారా పేద విద్యార్థుల అభ్యున్నతికి అనేక సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యా ర్థులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులు కావాలనిపిలుపునిచ్చారు.వేమూరు ఎస్సై రాజశేఖర్ మాట్లా డుతూ పదో తరగతి పరీక్షలకు సమాయత్త మవు తు న్న విద్యార్థులు భయాన్ని వీడి,పరీక్షలకు సన్నద్ధం కావా లన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్లు కిట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో తెనాలి బార్ అసోసియేషన్ అధ్య క్షు లు వేణుగోపాలరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు,తెనాలి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెం బర్ ఏ అశోక్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

## వాలేంటర్లుకు సన్మానం



కర్లపాలెం,మేజర్న్యూస్: కర్లపాలెం మండలంలో పలు గ్రామాలలో వాలేంటర్లుకు వైసీపీ పార్టీ నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మన్నవారిపాలెంలో మాజీ సర్పంచ్ కె.ప్రసాద్ ,ఎట్రావారిపాలెంలో ఎంపీటీసీ చీరాల పద్మావతి సత్యనారా యణ రెడ్డి, దుండివారిపాలెంలో ఎం.పరమానందకుమార్, మునిరెడ్డి లు శాలువలతో వాలేంటర్లును సన్మానించారు.

## తెదేపాలోకి పలువురు వైకాపా కీలక నేతలు చేరిక



మార్కాపురం,మేజర్న్యూస్: మార్కాపురం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి కందుల నారాయణరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్న న్యాయవాది కంది నారాయణరెడ్డి. ఆయనతో పాటు గోగులదిన్నె మూడో వార్డు మెంబర్ మరియు వైకాపా గృహసారథి వెంకటౌండ్డి, మరికొందరు చేరిక. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ కళాశాల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



బాపట్ల టౌన్,మేజర్న్యూస్: తాను ఎంచుకున్న ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేయడమే కాక ఆత్మ త్యాగానికి సైతం సిద్ధపడిన పొట్టి శ్రీరాములు దేశం గర్వించదగ్గ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాసరావు అన్నారు. వ్యవసాయ కళాశాలలో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం చారిత్రక అవసరమని, ప్రత్యేక రాష్ట్రం ద్వారా మాత్రమే ఆంధ్ర ప్రాంతం అభివృద్ధి పొందగలదని ఉద్యమించి, ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుని అమరుడైన పొట్టి శ్రీరాములు త్యాగ నిరతి యావత్ ప్రపంచాన్ని అబ్బుర పరచిందన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా తదితర ఉద్యమాలతోపాటు దేవాలయంలో దళితుల ప్రవేశ హక్కుల కోసం కూడా శ్రీరాములు పోరాడి తన మానవతను చాటుకున్నారన్నారు. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. జాతీయ సేవ పథకం నిర్వహి ంచిన ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. కె.శ్రీనివాసరావు,డా. సి.హెచ్. సంధ్య రాణి డా. ఎం.లత, డా.షేక్ హసీనా బేగం, సీనియర్ ప్రొఫెసర్ డా. యస్. ఆర్. కోటేశ్వర రావు, డా.కె.చంద్రశేఖర్, డా.డి.వి. సాయిరాం కుమార్ బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోకోమా నివారణకై ప్రజలకు అవగాహన అవసరం




రేపల్లె, మేజర్న్యూస్: గ్లోకోమా వ్యాధిపై ప్రజలు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు ఫోకస్ సైకిర్ కంటి ఆసుపత్రి ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ బాబు అన్నారు.శనివారం పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం. డి మాట్లాడుతూ గ్లాకోమా అనేది ఆప్టిక్ నరాలకి హాని కలిగించే వ్యాధి అన్నారు. ఆప్టిక్ నాడి కంటి వెనుక భాగంలో ఉండి, ఇది కంటి నుండి మెదడుకు దృశ్యమాన సంకేతాలను ప్రసారం చేయడంలో సహాయపడుతుందన్నారు. ఆప్టిక్ నరాల దెబ్బతినడం వల్ల అంధత్వం ఏర్పడుతుందన్నారు. పెద్దవారిలో అంధత్వానికి ప్రధాన కారణం గ్లాకోమా అని కూడా అంటారు. కొన్ని రకాల గ్లాకోమాలో, రోగి ఎటువంటి లక్షణాలు లేకుండా గుర్తించలేనిదిగా కనిపిస్తాడు. పరిస్థితి తీవ్రమైన దశలో ఉన్నంత వరకు అది గమనించబడని స్థాయిలో ప్రభావం స్థిరంగా ఉంటుందని చెప్పారు. వ్యాధి సోకినవారు దృష్టి కోల్పోవడం, మబ్బు మబ్బు గ కనిపించడం, నిరంతర తలనొప్పి కళ్ళు ఎర్రబడటం, కడుపు నొప్పి, వికారం మరియు వాంతులు ఉంటాయన్నారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ అఖిల మాట్లాడుతూకంటి లోపల సజల హాస్యం యొక్క బిల్డ్-అప్, జన్యుపరమైన కారణాలు, పుట్టుకతో వచ్చే లోపాలు, మొద్దుబారిన లేదా రసాయన గాయం, తీవ్రమైన కంటి ఇన్ఫెక్షన్, కంటి లోపల రక్త నాళాలు అడ్డుపడటం వ్యాధి కారణాలు అన్నరు. గ్లాకోమా నివారణకు తరచుగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అంధత్వానికి కారణమయ్యే నిశ్శబ్ద వ్యాధి అయిన గ్లాకోమా గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించామన్నారు.సకాలంలో గుర్తిస్తే కంటి చూపును కాపాడుకోవచ్చు అన్నారు. కంటిలో వచ్చే గ్లూకోమా వ్యాధి చాలా ప్రమాదకరమైందని త్వరలో ఆ వ్యాధిని పసిగట్టి నయం చేసుకోవాలని, లేదంటే ఆ వ్యాధి ముదిరితే కంటి చూపు పోయే ప్రమాదం ఉందని, దీనివల్ల శాశ్వత అంధత్వానికి కారణమని అఖిల పేర్కొన్నారు. కళ్ళు లేనిదే ఈ ప్రపంచ సృష్టిని చూడలేమని, సమస్యలను పరీక్షించుకోవాలని అఖిల కోరారు. 40 సంవత్సరాలు పైబడిన వారు తప్పకుండా ఈ గ్లూకోమా పరీక్షను తప్పకుండా చేయించుకోవాలి అన్నారు. ముఖ్యంగా బి.పి, షుగరు ఉన్న వాళ్ళలో ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, సకాలంలో ఈ వ్యాధిని గుర్తించకపోతే శాశ్వత అంధత్వానికి దారి తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేష్ డాక్టర్ కేశవ వీరబాబు మార్కెటింగ్ మేనేజర్ రాజేష్ అనిల్ కుమార్ పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

## నివాళులర్పించిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని శనివారం ఉదయం ఒంగోలులోని సివిఎన్ రీడింగ్ రూమ్ వద్ద నున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ సుబ్బా రెడ్డి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాథరావు, వివిధ ఆర్య వైశ్య సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# సంక్షేమ సారధి జగనన్న : బూచేపల్లి





దర్శి, మేజర్‌న్యూస్: సంక్షేమ సారధి జగనన్న అని దర్శి నియోజకవర్గం వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి అన్నారు. దర్శి పట్టణంలో జరిగిన పలు కార్యక్రమంలో శివ ప్రసాద్ రెడ్డి, జడ్‌పి ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు వైకాపా పాలనలో నేరుగా డబ్బులను లబ్ధిదారులు ఖాతాకు జమ చేసిన ముఖ్యమంత్రి జగనన్న అని అన్నారు. దర్శి మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మార్వో కార్యాల యంలో సులబ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించి, అనంతరం 121 కోట్లతో ఇంటింటికి మంచినీటి పథకాన్ని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శి ప్రాంతంలో ఎన్నో కోట్ల రూపాయలతో సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా విద్యా వైద్య రంగాలతో పాటు దర్శి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మన శివన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తద్వారా దర్శి ప్రాంతాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దడంలో మీ అందరికీ సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన జాతుల గొంతుక కుసుమ ధర్మన్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: తన జాతి జనుల మేలు కోసం జీవితాన్ని వెచ్చించిన అతికొద్ది మంది దళిత విద్యావంతుల్లో 'కుసుమ ధర్మన్న కవి' ఒకరిని, దళితులు బ్రిటిషు పాలనలో కంటే, స్థానిక అగ్రవర్ణాల పాలనలోనే మరింతగా నలిగిపోయారని, మెట్టమొదటగా చాటింది కుసుమ ధర్మన్నేనని, కాంగ్రెస్‌లో ఉంటూనే 'మాకొద్దీ నల్లదొరతనము' అంటూ గళం విప్పిన ధైర్యశాలియని తెలుపుతూ,ధర్మన్న అంబేద్కర్ ఆలోచనలతో ప్రభావితుడైనాడని,అంబేద్కర్ గురించి ఆంధ్రదేశంలో విస్తృతంగా ప్రచారం చేశాడని, అణగారిన జాతులకు గొంతుకవుతూ, అంబేద్కర్ భావాలను ప్రచారం చేయటానికి "జయభేరి" అనే పక్ష పత్రికను స్థాపించాడని కళామిత్రమండలి(తెలుగు లోగిలి)జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు ఒక సమావేశానికి అధ్యక్షత వహించి, కుసుమ ధర్మన్న జీవితం పై పత్ర సమర్పణ చేసి మాట్లాడారు. ఈసదస్సు తొలి తెలుగు దళిత కవితా వైతాళికుడు,మహాకవి కుసుమ ధర్మన్న 125 వ జయంతోత్సవాల సందర్భంగా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం మరియు కుసుమ ధర్మన్న కళాపీఠం సంయుక్త నిర్వహణలో ఈరోజు 16వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు శనివారంనాడు రాజమహేంద్రవరం "ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం" సెమినార్ హాల్లో నిర్వహించారు.ఈజాతీయ సెమినార్‌లో చాలా మంది అధ్యాపకులు పాల్గొని పత్ర సమర్పణ చేశారు.ఈ జాతీయ తెలుగు సదస్సుకు నిర్వాహకులుగా డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, డా.రాధా కుసుమలు వ్యవహరించారు.ఈ సందర్భంగా



కవి సమ్మేళనం ఏర్పాటు తోపాటు కుసుమ ధర్మన్న పేరిట పురస్కారాన్ని డాక్టర్ తరపట్ల సత్యనారాయణ కు ప్రదానం చేశారు. ఈసదస్సుకు నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి, మద్రాసు యూనివర్సిటీ తెలుగు శాఖాధిపతి ఆచార్య విస్తాలి శంకరరావు, ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ సహాయ ఆచార్య డా.బూసి వెంకటస్వామి మరియు సభాధ్యక్షులు ఆచార్య డి.జ్యోతిర్మయిలు, ర్యాలీ శ్రీనివాసులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం కవులు,రచయితలందర్ని కార్యక్రమ నిర్వాహకులు సత్కరించారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేస్తాం



అద్దంకి, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేస్తామని ఈ ఆర్ ఓ టీవీ సునీల్ కుమార్ అన్నారు. శనివారం సార్వత్రిక ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. 24 గంటల్లోగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,48 గంటల్లోగా బహిరంగ ప్రదే శాల్లో ఉన్న పార్టీ పరమైన జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలు తొలగించాలన్నారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వెయ్యాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అద్దంకి పురపాలక కార్యాలయంలో హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు ఉన్న 08593 225003 నంబర్ క సమాచారం ఇవ్వవచ్చు అన్నారు.

# నారా లోకేష్‌ని కలసిన నూకసాని

## – తన కుమారుని వివాహానికి ఆహ్వానించిన బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మార్చి 28వ తేదీ ఒంగోలులోని ఏ-1 కన్వెన్షన్ హాల్లో జరగనున్న తన కుమారుని వివాహానికి తప్పక హాజరు కావాల్సినదిగా తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి మాజీ మంత్రి నారా లోకేష్ బాబుని ఉండవల్లి ఆయన నివాసంలో కలిసి వివాహ పత్రికను అందించి ఆహ్వానించారు. నూతన వధూవరులకు శు భాశీస్సులు అందించాలని లోకేష్ బాబుని ప్రత్యేకంగా కోరారు. ఎన్ని కలకు కావాల్సిన సమయం ఉన్నందున తప్పనిసరిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తానని ఈసందర్భంగా లోకేష్ హామీ ఇచ్చారు.

# నేడు పకడ్బందీగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఈ నెల 17వ తేదీన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు కో-ఆర్డినేషన్ అధికారిగా ఉన్న ఆయన సంబంధిత శాఖల ఉన్నతాధికా రులతో కలెక్టరేట్లోని తన ఛాంబరులో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 6,116 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు జాయింట్ కలెక్టరు పేర్కొన్నారు. వీరి కోసం ఒంగోలు మండలంలో 6, టంగుటూరు మండలంలో 2, చీమకుర్తి మండలంలో 1 చొప్పున మొత్తం 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొదటి పేపరు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ పేపరు మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు జరుగుతుందన్నారు. ఉదయం పరీక్షకు గ్రేస్ పీరియడ్ 15 నిమిషాలతో కలుపుకుని 9.45గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. మధ్యాహ్నం పరీక్షకు 15 నిమిషాల గ్రేస్ పీరియడ్తో కలుపుకుని 1.45గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించడానికి 9 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 9 మంది లైజనింగ్ అధికారులను నియమించినట్లు జాయింట్ కలెక్టర్ చెప్పారు. అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆర్.టి.సి., విద్యుత్, పోలీస్, వైద్య శాఖలు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు.

# ఘనంగా ఒంగోలు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆఫీస్ ప్రారంభోత్సవ వేడుకలు

## – హాజరైన బాలినేని ప్రణీత్ రెడ్డి –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు చేసిన కృషికి ఫలితంగా మాజీ మంత్రివర్యులు ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి, వారి తనయుడు ప్రణీత్ రెడ్డి, ప్రకాశం జిల్లా కలెక్టర్ సహకారంతో ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్‌కి ప్రభుత్వం నుండి స్థలం మంజూరు అయ్యే వరకు ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా గల ఓల్డ్ రిమ్స్ భవనంలోని 49వ రూమ్‌ని ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ కార్యకలా పాలు నిర్వహించుకోవడానికి కేటాయించడం జరిగింది. బాలినేని ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్‌కి స్థలం సాధించి బిల్డింగ్ ఏర్పరచుకునే విషయంలో మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తాము. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఇడపలపాటి హేమంత్ కుమార్, ఒంగోలు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యన్.బ్రహ్మారెడ్డి, సెక్రటరీ సురేష్ మరియు పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రావూరి శ్రీకాంత్ హాజరైనారు.



# ప్రజల దాహార్తి తీర్చేందుకు తగు చర్యలు తీసుకున్నాం

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు పక్కా ప్రణాళికలతో చర్యలు చేపట్టేమని అందులో భాగంగానే పేటేరు పంచాయతీలో మంచినీటి బోర్డు ఏర్పాటు చేశామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. శనివారం పేటేరు పంచాయతీలోని ఆంజనేయ కాలనీ వాసుల దాహార్తిని తీర్చేందుకు గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన నూతన పైపులైను నిర్మాణం ప్రారంభించి అనంతరం ఎం. పి.మోపిదేవి మాట్లాడుతూ పేటేరు పంచాయతీలో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే ప్రతి గ్రామంలో జలజీవన్ మిశ్రమం ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో సిసి రహదారి నిర్మాణం రైతు భరోసా కేంద్రాలు ఆరోగ్య కేంద్రాలను



కూడా ఏర్పాటు చేసి సకల సౌకర్యాలను ప్రజల చెంతకే తెస్తున్నట్లు ఎంపీ తెలిపారు.గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి మాట్లాడుతూ ఆంజనేయ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు అవుతుందని గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కాలనీ ప్రజలు వేసవికాలంలో తీవ్ర తాగునీటి ఎద్దడని ఎదుర్కొన్నట్లు చెప్పారు పైప్లైన్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు పంచాయతీ సంబంధించిన నాలుగు లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించినట్టు తెలిపారు.ఈ మేరకు వైసిపి ప్రభుత్వం లో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ నాయకులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, గ్రామ ఇన్చార్జి కనపర్తి రవికిరణ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు లక్ష్మీ నెహ్రూ ప్రభాకర్ రావు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది, కోడ్ అమలులోకి వచ్చిందని తసిల్దార్ నిర్మలానంద బాబా అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో కార్య దర్శులు ,వి ఆర్ ఓ లు,ఎన్నికల అధికా రులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలానంద బాబా మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించడంతో కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. కోడ్ అమలులోకి వచ్చిన 24 గంటల లోపు మండలం లోని రాజకీయ ఫ్లెక్సీలను ,బ్యానర్లు ను తొలగించాల న్నారు.రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయాలన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు సామ రస్యంగా వ్యవహరించాల్సి ఉంటుంద న్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ ,ఈ ఓ పి ఆర్ డి ఏలీషాబాబు, పంచాయతీ రాజ్ ఏ ఈ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ప్రజాగళం సభను విజయవంతం చేయాలి: మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఈరోజు జరిగే ప్రజా గళం సభను విజయ వంతం చేయాలి అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం చిలకలూరిపేటలో జరిగే తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కలిసి నిర్వహిస్తున్న ప్రజా గళం సభకు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో పాటు ముఖ్య నాయకులు పాల్గొంటారు అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రాక్షసి పాలన సాగిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపటానికి మూడు పార్టీలు కలిసాయి అని ఆయన తెలిపారు. కావున ఈ సభకు మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## కర్లపాలెం బంగారురెడ్డిపాలెంలో పోషకాహార పక్షోత్సవాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్. కర్లపాలెం పంచాయతీలోని బంగారురెడ్డిపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పక్షోత్స వాలు శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీడీపీఓ శైలజ ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భవతులు , బాలింతలకు ఆరోగ్య పరీక్షలు చేయించారు. తల్లులకు రక్త పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి హిమోగ్లోబిన్12 గ్రాములు ఉండాలని తెలియజేశారు. రక్తం సంమృద్ధిగా ఉండా లంటే సమతులాహారం తీసుకోవాలని, తీసుకునే ఆహారం లో పోషక విలువలు ఉండేలా చూసుకోవా ల న్నారు. ఆకు కూరలు, పాలు, గ్రుడ్లు, చిరుధాన్యాలు వం టివి ఎక్కు వగా తీసుకోవాలని వివరించారు.ఈ కార్య క్రమంలో సూప ర్ వైజర్ ఎం. నాగమల్లేశ్వరి,ఏ ఎన్ ఎం కె. రత్న కుమారి. ఆశా వర్కర్లు, అంగనివాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం మర్రిపూడి గ్రామం (రమణప్ప పాలెం) లో చిరుధాన్యాలు, పంటల సాగు, ఉత్పత్తి, వాటి వినూత్న ప్రాసెసింగ్ సాంకేతిక సదస్సు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు పంటల సాగు, ఉత్పత్తి, వాటి వినూత్న ప్రాసెసింగ్ సాంకేతికల పై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా౹౹ఎ.తారా సత్యవతి (సంచాలకులు, భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ) ఆమె మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు,ఆరోగ్య భద్రతకు చిరుధాన్యాలు ప్రత్యాన్మయ పంటలుగా సూచిం చారు. కృష్ణ,గోదావరి డెల్టా బేసన్ తో రైస్ పాలస్ లో సజ్జలు చాలా మంచి దిగుబడి, లాభాలు రైతులకు వస్తాయని తెలియజేశారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ విజయభినందన మాట్లాడుతూ రైతులందరూ చిరుధాన్యాలు వారి రోజువారి ఆహారంగా తీసుకోవలసిందిగా కోరారు. ముఖ్యంగా



విద్యార్థులకు వారి హాస్టల్లో మెనూగా ఈ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని కోరారు. ఈ సదస్సులో భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు డా౹౹ఎ.బి. సుబ్బరాయుడు, డా౹౹ఎ. అరుణ, డా౹౹ఎ. సుజనా రెడ్డి, డా౹౹ఎ.వెంకటేశ్వర్లు,డా౹౹ఎ సేవా నాయక్, శ్రీనివాస్, రైతులకు చిరుధాన్య పంటల సాగు, సాంకేతిక పద్ధతులపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ జి ఏ యు శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, రైతులు, కళాశాల విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం



రేపల్లె, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సురేష్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు .పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు.వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీరు రవాణా సౌకర్యాలు వైద్య సదుపాయాలు ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ఈ క్రమంలో ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు తప్పనిసరిగా ఒంటిపూట బడులను నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటులో పొట్టి శ్రీరాములు పాత్ర ఎంతో త్యాగపూరితమని కర్లపాలెం తాసిల్దార్ నిర్మలానంద బాబా అన్నారు.పొట్టిశ్రీరాములు 123వ జయంతి సందర్భంగా కర్లపాలెం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అమరజీవికి పుష్పాంజలి గడించి ఆయన జీవితం స్ఫూర్తి దాయకం అని తాసిల్దార్ నిర్మలానంద బాబా రక్తదానం చేసారు. ఈ కార్యక్రమానికి మండల పొట్టి శ్రీరాములు సేవా సమితి అధ్యక్షుడు బి రాంబాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తాసిల్దారు, బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి.ఎస్ నారాయణ బట్టు, పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గుడివాడ వేణు గోపాల్ ముఖ్యఅతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని రాష్ట్రరాజధానిలో ఏర్పాటు చేయాలని కోరారు. 50 మంది రక్తదానంలో పాల్గొనగా వారిని వ్యవస్థాపక అధ్యక్షులు సన్మా



నించారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షులు కే సత్యనారాయణ, టీవీ సుబ్బారావు , కే చంద్ర, ఆర్ వి సుబ్బారావు, టీ లలిత బాబు, ఏవి రమణ నాగమల్లేశ్వ రరా వు, బి కిషోర్. టీ జగన్, కే మురళి, సిహెచ్ వెంకటే శ్వర్లు, రెడ్ క్రాస్ ప్రతినిధులు సాధిక్. రవణ బాబు, ఈ పోలీసు రావు, ఏకసిరి నరసింహారావు, ఆర్యవైశ్య సంఘ నాయకు లు, వాసవి క్లబ్, క్వీన్స్ క్లబ్ హాజరైనారు. రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి



నగరం, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన సమా జానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు ఉద్భోదించారు. శనివారం మండల కేంద్రమైన నగరంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. 58 రోజులపాటు ప్రత్యేక భాషా రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, అసువులు బాసి అమరజీవి అయ్యారని ఘనంగా నివాళులర్పించారు. తొలుత శ్రీరాములు చిత్రపటానికి పలువురు ఆర్యవైశ్యులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పేర్ల నాగేశ్వరరావు, కొమ్మూరి సుధాకరరావు, పేర్ల రాము, ఆలపాటి వెంకటేశ్వరరావు, నవీన్, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం జయప్రదం చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట లో ఆదివారం జరగబోయే ప్రజాగళం సభను జయప్రదం చేయాలని తెలుగుదేశం, జనసేన ,బీజేపీ మండల నాయకులు పిలుపునిచ్చారు.రేపు చిలకలూరిపేటలో జరగబోయే బీజేపీ,టీడీపి, జనసేన పార్టీల ప్రజాగళం బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లి జయప్రదం చేయాలని మాజీ జెడ్పీటీసీ గుంపుల కన్నయ్య,బీజేపీ నాయకులు షేక్ కరీముల్లా, జనసేన నాయకుడు చిలకల



సురేంద్ర బాబు, పఠాన్ అహ్మద్ బాషా,బెజ్జం వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు తదితర నాయకులు కోరారు.




# వస్త్రాల పై రంగుల అద్దకం అనే అంశం పై శిక్షణా కార్యక్రమం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వ్యవసాయ కళాశాల బాపట్ల లో వస్త్రాల పై రంగుల అద్దకం అనే అంశం పై 50 మంది రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద నిర్వహించారు. ఈ కార్యక్రమం యుక్క ముఖ్య ఉదేశం రైతు కుటుంబాలను వ్యవసాయేతర వృతుల లో శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవచ్చు అన్నారు. జె కీర్తి వస్త్రాలను వివిధ రకాలుగా మడుచుకుని (టై చేసి ) వివిధ రంగులను అద్దు కుంటూ ఆకర్షనీయమైన డిజైన్లతో వస్త్రాలకు ఎలా విలువను జోడించు కోవచ్చో శిక్షణతో తెలియజేశారు. ఇలా రంగులను అద్దడం ద్వారా వ్యాపారంలో మంచి లాభాలు పొందవచ్చు అని తెలియజేసారు. ఈ కార్యక్రమమని కళాశాల అసోసియేట్ డీన్ డా. వి శ్రీనివాస్ రావు,ఎస్ సి సబ్ ప్లాన్ కోఆర్డినేటర్ డా.కె సుశీల, సీనియర్ ప్రొఫెసర్, హెడ్ డా.ఓభయ్యా, డా. వి జ్యోతి, అస్సోసియేట్ ప్రొఫెసర్ నిర్వహించారు.

## ఫ్లెక్సీలు కాల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



కర్లపాలెం,మేజర్‌న్యూస్: వైసీపీ పార్టీ ఫ్లెక్సీలు తగల బెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి డిమాండ్ చేశారు.కర్లపాలెం వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద గత రాత్రి గుర్తు తెలియని వా రు ఫ్లెక్సీలను తగలపెట్టారు. ఈ సందర్భంగా కర్లపా లెం ఎస్ ఐ జనార్ధన్ కు పిర్యాదు చేసి పార్టీ కార్యాల యం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామి రెడ్డి మాట్లాడుతూ కర్లపాలెంలో ఇలాంటి సంస్కృతి లేదన్నారు. ఇలాంటివి మరల జరిగితే మేము కూడా సరైన సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రఘుపతిని ఎమ్మెల్ అభ్యర్థిగా ప్రకటించడంతో సంబరాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైసిపి పార్టీ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోన రఘుపతిని ప్రకటించడంతో కర్లపాలెం ఐలాండ్ సెంటర్లలో వైసిపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐలాండ్ సెంటర్లలో టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ డి.సీతారామిరెడ్డి, మండల కన్వీనర్ యల్లవుల ఏడుకొండలు,మండల కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్,ఎంపీటీసీ అసిఫ్ ,అట్ల పెద్దశ్రీనివాసరెడ్డి, నాగేశ్వర రెడ్డి ,డి.జయభారత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 123 వ జయంతి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు శనివారం మండల పరిధిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అద్దేపల్లి-భట్టిప్రోలు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు తూనుగుంట్ల సుధారాణి ఆధ్వర్యంలో రథం సెంటర్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.స్థానిక మండల కార్యాలయాల లో ఎమ్మార్వో,ఎంపీడి వో ల ఆధ్వర్యంలో అమర్ జీవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో గ్రామ ఉపసర్పంచ్ బూర్లే రామప్రసాదు,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: మాలకొండ పుణ్య క్షేత్రంలో కొలువు తీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహా స్వామిని టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ శనివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంధం వీరనారాయణ, కటకం భాను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో రూ 2 కోట్ల33 లక్షల అవినీతి బాగోతం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ లొ 2019 నుండి 2024 వరకు రూ 2 కోట్ల33 లక్షల,7 వేల 36 లు,గత ఐదు సంవత్సరాల కాలంలో పూర్తిస్థాయిలో అవినీతి జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలియపరిచారు.శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా,సుపరిపాలన అందిస్తున్నామని తెలియపరుస్తున్న అధికార వైసీపీ నాయకులు ఈ అవినీతిపై ఏమి సమాధానం చెబుతారని సాయిబాబా ప్రశ్నించారు.గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా,మంత్రిగా పని చేసిన మేరుగ నాగార్జున,ప్రస్తుతం వైసీపీ అభ్యర్థిగా రంగంలో ఉన్న వరికూటి అశోక్ బాబు,మరియు మా అక్కలైన ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి, మరియు గ్రామ సర్పంచి ధారా రవి కిరణ్మయి లు గ్రామ ప్రజలకు జరిగిన అవినీతిపై ఏమి సమాధానం చెబుతారని సాయిబాబా ప్రశ్నిం చారు.ఈ అవినీతిపై పంచాయతీ కార్యాలయంలో ఉన్న రికార్డులను మీరు తెస్తే, భట్టిప్రోలు నడిబొడ్డున బహిరంగ విచారణకు ప్రజల సమక్షంలో మేము సిద్ధంగా ఉన్నామని సాయిబాబా పేర్కొన్నారు.గ్రామంలోని ఇంటి పన్ను,కులాయి పన్నులు,మార్కెట్ ఆశీలు,షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలు, రిజిస్ట్రేషన్ సర్ చార్జీలు,లైసెన్స్ ఫీజులు,చేపల చెరువుల పాటలు,చిల్లర జమలు,14వ ఆర్థిక సంఘం నిధులు వెరసి రూ 1 కోటి 42 లక్షల రూపాయలు, ఒక్కో ఆర్థిక సంవత్సరానికి సరాసరి మిగులు నిల్వ రూ 56 లక్షల 67 వేల రూపాయలు లు కాగా ఐదు సంవత్సరాలకు సరాసరి మిగులు నిల్వ రూ 2 కోట్ల 83 లక్షల 36వేల 435 రూపాయలుగా ఉన్నదన్నారు. కరెంటు బిల్లుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వంకు చెల్లించింది 63లక్షలు,ఇటీవల వేసిన ఐదు సిమెంట్ రోడ్లు ఖర్చు 30 లక్షలు,కల్వర్టు నిర్మాణం 10 లక్షలు,ప్రస్తుత బ్యాంకు నిల్వ 60 లక్షలు కాగా ఐదు సంవత్సరాల మీద కలిపి ప్రస్తుతం నిలువ ఉండవలసిన సొమ్ము ఒక కోటి 19 లక్షల 49 వేల 259 రూపాయలు. అయినప్పటికీ వీటికి సంబంధించిన వివరాలు ఎక్కడ రికార్డులలో కనిపించడం లేదన్నారు. పంచాయతీకి కావలసిన కొనుగోలు వివరాలకు,స్టాక్ రిజిష్టర్లు లేవు,జీఎస్టీ చెల్లింపులు లేవు,వాటి వివరాలకు వెళితే భాను ఎంటర్ప్రైజెస్ 12,56,424 లు,గంగా ఎంటర్ప్రైజెస్ కు 2 లక్షల39,313,శాన్వి ఎంటర్ప్రైజెస్ కు 55,62,856 లు,భాను తేజ ట్రేడర్స్ కు రెండు కోట్ల 43 లక్షల 375లు, జెసిబి తో పనికి,ఆయిల్ ఇంజన్ కు,ఇటుక రాయి మొరుము తోలకము కింద రూ 3 లక్షల3 వేల 700 లు, కార్యాలయ నిర్వహణకు రూ 14 లక్షల38 వేల 287లు,ఇవి కాక కార్యాలయ ఖర్చుల కింద రూ 24 లక్షల12 వేల 128లు లెక్కల్లో చూపించార న్నారు.పంచాయితీకి సామాను సప్లై చేసిన టెండర్దారులు కొందరు మంత్రికి బినామీలని సాయిబాబా తెలిపారు.రాష్ట్రంలో గాని దేశంలో గాని ఏ పంచాయతీలో జరగని కార్యాలయ నిర్వహణ, కార్యాలయ ఖర్చులు క్రింద రూ 37 లక్షల,50వేల,413 రూపాయలు లెక్క చూపటం విచిత్రంగా ఉందని,ఆ ఖర్చులకు కూడా వివరాలు,బిల్లులు లేవని సాయిబాబా అన్నారు.ఈ అవినీతి బయటకు రాకుండా పాలకవర్గ సభ్యులకు ముడుపులతో వారి ఇళ్లకు కవర్లు పంపడం కూడా జరిగిందని సాయిబాబా విమర్శించారు. టఈ విషయాలపై భట్టిప్రోలు గ్రామపంచా యతీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ లోకల్ ఫండ్స్ ఆడిట్ శాఖ వారు నిర్వహించిన తనిఖీలలో వారు తెలిపిన అభ్యంతరాలు 427 ఉన్నాయన్నారు.వారు అభ్యంతరాలు తెలిపిన ఆడిట్ అభ్యంతరాల విలువ రూ 3 కోట్ల14 లక్షల 37 వేల 430 రూపా యలు. వైసిపి నాయకులకు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని సాయిబాబా కోరారు.

## ఆర్బీకె, వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి సురేష్



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని కె.ఉప్పలపాడులో శనివారం ఆర్బీకె, వెల్నెస్ సెంటర్‌లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ప్రారంభ వేడుకలకు హాజరైన మంత్రికి పిచ్చిరెడ్డి ఘనస్వాగతం ఏర్పాటు చేశారు. కార్యక్రమం అగస్త్యేశ్వర ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మేళతాళాలు భాజా భజింత్రలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాని అభివృద్ధి పదంలో నడిపిన వ్యక్తి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. పేదలకు పాలనను గ్రామాల ముంగిటకు తెచ్చింది జగనే అన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి పాలన సాగిందాన్నారు. ఇంత చేస్తున్న ప్రతి పక్షం మాత్రం విమర్శలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇంత మంచి చేసిన ప్రభుత్వాన్ని తిరిగి అధికారం లోకి తెచ్చుకోవాల్సిన భాధ్యత ఎంతైనా ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ఈ రెండు నెలలు కష్టపడి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి అరుణ కుమారి, ఎంపీటీసీ సభ్యురాళ్లు విజయలక్ష్మి, శారదలు, గ్రామ సర్పంచ్ దయామణి, పిఎంసీ చైర్మన్ రాఘవేంద్ర శర్మ, నాయకులు కోటిలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను సంతనూతలపాడు వాసవి క్లబ్, మహిళా క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద వున్న పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వి.వి.శేషారావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం సెక్రెటరీ పి.ఆంజనేయులు, అధ్యక్షులు వేమా మల్లేశ్వరరావు, కోశాధికారి వేమా చిన్న వెంకట కృష్ణారావు, వాసవి క్లబ్ గౌరవ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్లు, సెక్రటరీ చలపతిరావు, కోశాధికారి పి.సు ధాకర్, మహిళా క్లబ్ అధ్యక్షులు చలవా ది చంద్రావతి, మండల పరిషత్ ఏఓ డిఎస్ వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదాను కలసిన రమణయ్య యాదవ్



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఈదా సుధాకరరెడ్డిని కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ఎనమల రమణయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఒంగోలు కాంగ్రెస్ కార్యాలయంలో ఈదాను కలిసిన రమణయ్య పుష్పగుచ్ఛం అందజేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో ఇందిరమ్మరాజ్యం ఏర్పాటుకు కాంగ్రెసుపార్టీ అధికారం చేపట్టేందుకు పార్టీని మరింత అభివృద్ధిచేసి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు, ఆంధ్రులకు ప్రాంత భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎల్ ఏడుకొండలు కొనియాడారు. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శనివారం పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్ ఏడుకొండలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించాడు, వారి పూర్వీకులది ప్రస్తుత ప్రకాశం జిల్లా లోని కనిగిరి ప్రాంతంలోని పడమటిపల్లె గ్రామం.1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. తర్వాత మళ్ళీ 1941-1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు. గాంధీజీకి శ్రీరాములు అంటే ప్రత్యేకమైన అభిమానంతో పాటు అతని మంకుతనం మీద కాస్త చిరాకు కూడా ఉండేవి. శ్రీరాములు వంటి కార్యదీక్షాపరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే స్వతంత్రం సాధించవచ్చునని గాంధీజీ అనేవాడు. మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించాడు. పొట్టి శ్రీరాములు, 1952 డిసెంబరు 15 న ప్రాణాలర్పించటంతో ఆగ్రహావేశులైన ప్రజలు హింసాత్మకచర్యలకు పాల్పడ్డారు. మద్రాసు లో జరిగిన ఆయన అంతిమ యాత్రలో నినాదాలతో ప్రజలు ఆయన త్యాగనిరతిని కొనియాడారు. తదుపరి జరిగిన పరిణామాలలో మద్రాసు నుండి విశాఖపట్నం వరకు ఆందోళనలు, హింస చెలరేగాయి. పోలీసు కాల్పుల్లో ప్రజలు మరణించారు. చివరికి డిసెంబర్ 19న ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేస్తూ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటన చేసాడు అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు టి.రేష్మి, కె.కీర్తి షరిన్ శ్రీ పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ సిహెచ్ వివి సత్యనారాయణ, డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు అసిస్టెంట్ ప్రొఫెసర్, సునీత, దశరథ రామి రెడ్డి టీచింగ్ అసోసియేట్స్, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్ తదితర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీ లోకి చేరికలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలోని హరిజన పాలెం,చైతన్య నగర్,చిన్న పల్లెపాలెం, అలగాయపాలెం గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కందుకూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి. నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో శనివారం చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో తగిన



గుర్తింపు ఉంటుందని, రాబోయే ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేస్తామని, ఎప్పుడు ఏ కష్టం వచ్చినా సంప్రదించ వచ్చని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల. సుబ్బారావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా. ప్రసాద్ నాయకులు పి.శ్రీనివాసులు,చిట్టా.బంగారు రెడ్డి మెట్టా.శ్రీనివాసులురెడ్డి,వాయిల శీను,వల్లభుని.రమణ య్య,నాయుడు కోటయ్య,యరమల.వాసు,నాళం సుధ, ఎద్దెల.శ్రీధర్,కొల్లి.రమణయ్య,తేజ,వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## దామచర్లను కలిసిన పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావును తెలుగు దేశం పార్టీ మండల అధ్య క్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కలిశారు. శనివారం ఒంగోలు



లోని దామచర్ల క్యాంపు కార్యాలయంలో కలిసి పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పామూరు మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉందని ఎన్నికల్లో కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డికి మండలం నుంచి అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సొంత ప్రయోజనాల కంటే టిడిపి ప్రయోజనాలు మిన్న అంటూ సొంత వ్యాపారాలు సైతం పక్కనపెట్టి తెలుగు దేశం పార్టీనీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మీరు నిరంతరం పార్టీ కోసం కష్టపడుతున్న తీరు అభినందనీయం అని పువ్వాడి వెంకటేశ్వర్లను అభినందించారు. తెలుగుదేశం విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు.

## కనిగిరి అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి అసెంబ్లీ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్‌ను వైసీపి అధిష్టానం శనివారం ప్రకటించింది. వెలిగండ్ల మండలం పెరుగుపల్లి గ్రామానికి చెందిన దద్దాల నారాయణ యాదవ్ హనుమంతునిపాడు జడ్పిటీసీగా ఉన్నారు. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. వైకాపా అధిష్టానం ఇటీవల కనిగిరి వైకాపా ఇంఛార్జిగా దద్దాల నారాయణ యాదవ్‌ను నియమించింది. కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కందుకూరు అసెంబ్లీ వైకాపా ఎమ్మెల్యే



అభ్యర్థిగా, కనిగిరి వైకాపా సమన్వయ కర్త దద్దాల నారాయణ యాదవ్‌ను కనిగిరి ఎమ్మెల్యే అభార్థిగా వైసీపి అధిష్టానం ప్రకటించింది.

## జనన ధ్రువీకరణ పత్రాలు ఇక అన్నింటికీ ప్రామాణికం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: డి.ఎం.హెచ్వో రాజ్య లక్ష్మి ఉన్నత అధికార ఆదేశాల ప్రకారం జనన ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వ, ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రిలో జన్మించిన వారు ఒక నెల లోపు సంబంధించిన పీ.హెచ్.సిలలో ప్రభుత్వ ఆసుపత్రిలో, గ్రామపంచాయతీ మున్సిపల్ కార్యాలయాలు, గ్రామ వార్డు సచివాలయంలో పొందవచ్చని, నెల రోజులు దాటిన వారు అక్టోబర్- 1-2023కు తర్వాత జన్మించిన జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు పొందని వారు ఇకనుంచి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పొందాలని, నెల రోజులు దాటిన జనన, మరణ



ధ్రువీకరణ పత్రాలు పొందుటకు కొన్ని నిబంధన పత్రాలను జిల్లా కార్యలయంలో సమర్పించవలసి ఉంటుందని ఈ విధంగా పొందిన జనన ధ్రువీకరణ పత్రాలు స్కూళ్లలో అడ్మిషన్ పొందుటకు పాస్ పోర్ట్, ఆధార్ కార్డు కొరకు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ కొరకు అన్నింటికీ ప్రామాణికంగా నిర్దేశించబడిందని తెలిపారు.

## బృందావనంలో పసుపు జెండాను ఆవిష్కరించిన ఇంటూరి





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం 5వ వార్డు బృందావన కాలనీలో తెలుగుదేశం పార్టీ జెండాను కందుకూరు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేసిందన్నారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ విజయం కోసం శక్తి వంచన లేకుండా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు దాసరి ప్రమోద్ స్థానిక నాయకులు గేరా నరేష్, పాలేటి కోటేశ్వరరావు, జంగాల రాఘవ ఉండ్రాళ్ళ సతీష్ జంగాల వెంకటరావు కసుకుర్తి అక్షయ్, శీలం ప్రదీప్, జమ్మలమడుగు అనురాధ, గుడిపూడి యశోద, ముప్పాళ్ళ పూజిత నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, కూనం నరేంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి రాయపాటి శ్రీనివాసరావు, షేక్ మున్నా, చుండూరి శ్రీనివాసులు, షేక్ సలాం, ముచ్చు వేణు సవిడిబోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, షేక్ ఫిరోజ్ పాండురంగయ్య, గౌస్ బాషా, వడ్లమూడి చెంచు నారాయణ, ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, గుమ్మా శివ, పసుపులేటి నరేష్, దారం విజయకుమార్, నందికర్మ లక్ష్మణరావు, షేక్ మమ్ముషా మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సింహాద్రినగర్‌లో ఇంటూరి సౌజన్య ప్రచారం

కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం 26 వార్డు సింహాద్రి నగర్ ప్రాంతాలలో కందుకూరు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య ఇంటింటా ప్రచార నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని



చంద్రబాబు నాయుడు, ఇంటూరి నాగేశ్వరావు గారికి మద్దతు ఇవ్వాలని ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అత్తింటి రత్తయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ వార్డు మహిళలు ద్రాక్షాయని, మల్లవరపు సీత నాయకులు పొన్నగంటి వెంకటరావు, దామా రాంబాబు ఉన్నం కొండలరావు, విష్ణు, కల్లూరి వెంకటేశ్వర్లు, పాండు రంగారావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అమరజీవికినివాళ్లు అర్పించిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కందుకూరు పట్టణం పెద్ద బజారులో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి కందుకూరు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి



ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఏకీకృత కోసం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. నేటి యువతరానికి ఆయన స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు కొత్త వెంకటేశ్వర్లు, చీతిరాల .గోపాల్ ,చీదెళ్ళ .వేణుగోపాలరావు .కొత్తూరి వెంకట సుధాకర్, నల్లమల్లి వెంకటేశ్వర్లు .మునగా పిచ్చయ్య, ఇస్కాల మురళి, మద్దాలి నాగరాజు, పబ్బిశెట్టి వరదరాజ, కోట కిషోర్, గుర్రం అల్లూరయ్య, నల్లమల్లి ప్రసాదు ఇస్కాల సురేంద్ర కంకణాల వెంకటేశ్వర్లు మురారిశెట్టి సుదీర్ ఇస్కాల మధు, మొదడుగు .శ్రీనివాసులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఆర్యవైశ్యులు నాగేశ్వరరావు ను ఘనంగా సన్మానించారు.

## మంచి జరగాలంటే మధుసూదన్ యాదవ్ ను గెలిపించండి: బుర్రా లక్ష్మీ

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ను గెలిపించాలని ఆయన సతీమణి బుర్రా లక్ష్మి పట్టణంలో ప్రచారం చేశారు. ఏకలవ్య నగర్ లో జరిగిన ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె గడప గడపకు వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థించారు. అసెంబ్లీ అభ్యర్థి గా బుర్రా మధుసూదన్ యాదవ్, పార్లమెంటు అభ్యర్థి విజయ సాయిరెడ్డి కి చెరొక ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్ప వరపు కిషోర్ వైయస్సార్ సిపి



నేతలు నగళ్ళ నారయ్య, మస్తాన్ వలీ, పి.వి రమణయ్య యాదవ్, డి సి హెచ్ మాలకొండయ్య, దాసరి మాల్యాద్రి, ప్రసన్న కుమారి, గణేషం గంగిరెడ్డి , షేక్ బికారి, పరిశుద్ధ రావు, చీమకుర్తి కృష్ణారెడ్డి, షేక్ రహీం, ఆర్ మహేష్, చనమాల కోటేశ్వరరావు,యడ్ల మాధవరెడ్డి, చుండి ఈశ్వర రావు, పోటు శ్రీను, యన్ శ్రీకాంత్,ఎ.శివకృష్ణ, కుమార్ స్వామి, ఆదిలక్ష్మి, పగడాల నాగూర్, కామాక్షి, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరువైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా బుర్రా మధుసూధన్‌యాదవ్

కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు నియోజవకర్గం వైకాపా అసెంబ్లీ అభ్యర్థిగా బుర్రా మధుసూధన్‌యాదవ్‌ను ఆ పార్టీ అధ్యక్షుడు,సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఇడుపులపాయలో జరిగిన కార్యక్రమంలో 175నియోజకవర్గాల అభ్యర్థుల ప్రకటనలోభాగంగా కందుకూరు వైకాపా అభ్యర్థిగా బుర్రా మధుసూధన్‌యాదవ్‌ను ప్రకటించారు. బుర్రా వైకాపాలో 2013లోచేరారు.



2014లో కనిగిరిలో వైకాపా తరపున పోటీ చసి ఓడిపోయారు. 2019లో వైకాపా ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుత ఎన్నికల్లో కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్తిగా వైకాపానుంచిపోటీ చేయనున్నారు.

## సెంట్రల్ ఆర్మీతో సీఐ అజయ్ కుమార్ కవాతు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎటువంటి అవాంఛని సంఘటన జరగకుండా సెంట్రల్ ఆర్మీ రిజర్వ్ ఫోర్స్‌తో సీఐ అజయ్ కుమార్, ఎస్సై దేవకుమార్ మరియు సిబ్బందితో శనివారం పీ.తక్కెళ్లపాడు, చిలకపాడు, వేములపాడు, సంతనూతలపాడు గ్రామాలలో కవాతు నిర్వహించారు.



# అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్



## సంబరాల్లో టిడిపి, జనసేన శ్రేణులు వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమే: దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో తెలుగు తమ్ముళ్ళు సంబరాల్లో మునిగి పోయారు. అద్దంకి బస్టాండ్ వద్ద బాణా సంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఏపీ ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చినట్టుగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో సైకోను ఇంటికి పంపుతున్నామని, కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. కాబట్టి ఎవ్వరికీ భయం లేదు, రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే అన్నారు. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలనేదే మా నినాదం అన్నారు. స్వాతంత్ర్య పోరాటం తరహాలో ఏపీని ఉన్మాది పాలన నుంచి విముక్తి చేసేలా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొఠారి నాగేశ్వ రావు,కే.కుసుమకుమారి, ఎద్దుశశికాంత్ భూషణ్, ఆర్ల వెంకట రత్నం, బొల్లినేని వాసు, ముత్యాల కళ్యాణ్, పసుపులేటి సునీత పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలు పరిశీలన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పదో తరగతి పరీక్షా కేంద్రాలను అధికారులు పరిశీలిం చారు. ఈనెల 18 నుండి పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్య ంలో ఉప్పుగుండూరు అమనబ్రోలు గ్రామంలోని పరీక్షా కేంద్రాలను ఎంఈఓలు తిరుమలశెట్టి రవి, ఇవి రమణయ్యలు శనివారం పరిశీలించారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు ఇతర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలను కల్పించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

## పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకోవాలి

### జయంతిలో ఘన నివాళులర్పించిన దామచర్ల, గొట్టిపాటి, షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఒంగోలు నగరంలోని సీవిన్ రీడింగ్ రూమ్ వద్ద వారి విగ్రహానికి దామచర్లతో పాటు అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవి కుమార్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు ఘన నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు జీవితం ఎంతో ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరస్వామి 54వ కళ్యాణ మహోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: శివనామ స్మరణ కళ్యాణ కారకమని, శుభప్రదమని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉప న్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఇల్లింద్ర వారి వీధిలోని శ్రీ శంకర బాల భక్త సమాజం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి 54వ కళ్యాణ మహోత్సవం 16 రోజుల పండుగ సందర్భంగా శివనామ వైభవం అన్న అంశంపై పొన్నూరు వేంకట శ్రీనివాసులు ప్రసంగించారు. విభూతి ధారణ ఐశ్వర్యానికి సంకేతం అని, శివాభిషేకం శాంతి సౌఖ్యదాయకమని, మారేడుదల సమర్పణ మోక్షదాయకమని, శివ కళ్యాణ వీక్షణం శుభప్రద మని అన్నారు. గత 54 సంవత్సరాలుగా ఇలింద్ర వారి వీధిలో శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తూ రోజుకొక వాహన సేవతో నగ రోత్సవాన్ని నిర్వహిస్తూ శివ కళ్యాణ మహోత్సవానికి 16రోజుల పండుగని అత్యంత వైభవపేతంగా నిర్వహిస్తున్న శ్రీశంకర బాల భక్త సమాజం ట్రస్టు వారిని అభినందించారు. సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా వీరు చూస్తున్న నిత్యం శివనామస్మరణ, భజన, ఆధ్యాత్మిక ప్రవచనాలు సమాజంలో భక్తి వికాసానికి తోడ్పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉపన్యాసకుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులుని స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఇటీవల తిరుపతిలో రథసప్తమికి, శ్రీశైలంలో శివరాత్రికి వ్యాఖ్యానాన్ని అందించి జిల్లా ఆధ్యాత్మిక రంగానికి ఖ్యాతిని తీసుకువస్తున్నారని శ్రీ శంకర బాల భక్త సమాజం ట్రస్ట్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# 45వ డివిజన్‌లో వైసిపిని వీడిన నేతలు

### పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 45వ డివిజన్‌లో వైసిపి నేతలు పార్టీని వీడారు. తోట రామారావు, పోలిశెట్టి శ్రీనివాసరావు, కామిశెట్టి హరిబాబు, తోట ఆదినారాయణ, షేక్ ఖాజా, తెళ్ళ కిరణ్ కుమార్, బుట్టి వంశీ, మాలిశెట్టి పనికుమార్, పసుపులేటి వెంకటేశ్వర్లులు టిడిపిలోకి చేరారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు వారి అనుచరులు 50 మందికీ జనార్ధన్ పార్టీ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎమ్. చెంచిరెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలు

### నిబంధనలు కఠినంగా అమలు

### ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో శనివారం సాయంత్రం 4 గంటల నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రావడం జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో శనివారం సాయంత్రం 4 గంటల నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రావడం జరిగిందన్నారు. తేదీ.18-4-2024 న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయబడి అదే రోజు నుండి నామినేషన్స్ స్వీకరించడం జరుగుతుందని, తేది. 25-4-2024 న నామినేషన్ చివరి తేదీ అని, తేది.26-4-2024 న నామినేషన్ పరిశీలన జరుగుతుందని, తేది.29-4-2024 న నామినేషన్స్ ఉప సంహరణకు చివరి తేదీ అని, తేది.13-5-2024న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5న గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు 4-6-2024 తేదీన నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. పోటీలో వున్న అభ్యర్థులు తప్పని సరిగా కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకా లను అవగాహన చేసుకొని అందుకనుగుణంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు. దేవాలయాలు, చర్చి లు, మసీదు లు తదితర మత పరమైన ప్రదేశాల్లో పొలిటికల్ ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని, అలాగే ప్రవేటు ప్రదేశాల్లో సంబంధిత యాజమాన్యాల నుండి అనుమతి తీసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు రాజ కీయ పార్టీలు నిర్వహించు ప్రచార కార్యక్రమాల్లో, సమావేశాల్లో పాల్గొన రాదు. అలాగే మీడియాలో ఇచ్చే రాజకీయ ప్రకటనలకు సంబంధించి తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకోవాలని, అలాగే రాజకీయ ప్రచారాలకు సంబంధించి కరపత్రాలు, వాల్ పోస్టర్స్ ముద్రించాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి వుంటుందని కలెక్టర్ వివరించారు. నామినేషన్ దాఖలు చేసిన రోజు నుండి అభ్యర్థుల ఖర్చు లెక్కించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అన్నీ ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియామావళి పటిష్టంగా అమలు చేసేలా జిల్లాలోని 38 మండ లాల్లో ఎం.సి.సిటీంలను ఏర్పాటు చేసి వాటికి నోడల అధికారులను నియ మించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో మరియు అన్నీ నియోజక వర్గాల స్థాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ వివరిం చారు. ప్రజలు ఎన్నికల నిర్వహణ పట్ల ఏవైనా పిర్యాదులు చేయాల్సి వుంటే 1950 టోల్ ఫ్రీ నెంబర్‌తో పాటు సి విజిల్ కు అనుసంధానంగా జిల్లా కంట్రోల్ రూములో 08592 288599 టెలిఫోన్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో మొత్తం 8 నియోజక వర్గాల్లో 16-3-2024 తేదీ నాటికి 18,11,614 మంది ఓటర్లు వున్నారని, అందులో పురుష ఓటర్లు 9,02,521 మంది, మహిళా ఓటర్లు 9,08,986 మంది, థర్డ్ జండర్స్ ఓటర్లు 107 మంది వున్నారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో కనిగిరి నియోజక వర్గంలో ఎక్కువ ఓటర్లు వుండగా, తక్కువ వోటర్లు కలిగిన నియోజక వర్గంగా యెర్రగొండపాలెం నియోజక వర్గం వుందన్నారు. జిల్లాలో మొత్తం 2,183 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణకు సుమారు 14,700 మంది పోలింగ్ సిబ్బంది అవసరం వుందని, జిల్లాలోని 8 నియోజక వర్గాల పరిధిలో 263 మంది సెక్టార్ ఆఫీసర్లను, 40 మంది ఎం.సి.సి అధికారులను, 24 ఎఫ్.ఎస్.టి.,. 28 ఎస్.ఎస్.టి., 16 వి.ఎస్.టి, 8 వి.వి.టి, 8 మంది ఏ.ఈ.ఓ లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ వివరించారు. సుమారు 6,857మంది పోలీసు సిబ్బంది అవసరం వుంద న్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా, సజావుగా ఎన్నికలు నిర్వహించేలా అవసరమైన అన్నీ ఏర్పాట్లను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్. గోపాల క్రిష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ శౌర్యమన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఒంగోలు నగర డి.ఎస్.పి శ్రీ కిశోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాగుంట శ్రీనివాసులరెడ్డి, రాఘవరెడ్డిని సత్కరించిన సీతమ్మ



కొండపి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ లో చేరిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆయన కుమారుడు రాఘవరెడ్డిని. శనివారం తెదేపా రాష్ట్ర మహిళ ఆర్గనైసింగ్ సెక్రటరీ రాయపాటి సీతమ్మ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాగుంట రాక ప్రకాశం జిల్లా పార్టీ క్యాడర్‌లో కొత్త ఊపు తెచ్చిందాన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు విద్యాసంస్థలో పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు విద్యాసంస్థలలో అమరజీవి ఆంధ్రుల ఆత్మాభిమాని ఆంధ్రరాష్ట్ర సాధకుడు పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి ఉద్యానవన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, సిబ్బంది పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రరాష్ట్రం ఏర్పడటానికి సత్యం అహింస హరిజనోద్ధరణ ఆశయాల కోసం జీవితాంతం పోరాడిన చిరస్మరణీయుడు పొట్టిశ్రీరాములు అని అదేవిధంగా బాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన కృషి మరువలేనిదని స్వాతంత్ర్య ఉద్యమంలో ఉప్పుసత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్షలు అనుభవించి దేశస్వాతంత్ర్య సాధనలో పొట్టిశ్రీరాములు ప్రముఖపాత్ర పోషించినట్లు నేటి యువత పొట్టి శ్రీరాములును స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వం పేదల కోసం పనిచేసే ప్రభుత్వం



రేపల్లె, మేజర్‌న్యూస్: జగనన్న ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తుందని విశ్వేశ్వరం సర్పంచ్ కర్రి శివ మల్లేశ్వరరావు అన్నారు శనివారం పంచాయతీ పరిధిలో జగనన్న పట్టాలు రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం పట్టా అందజేశామని అంతేకాకుండా వారు గృహాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వం నుంచి నిధులు కూడా కేటాయించామని తెలిపారు. తాము అధికారం చేపట్టినట్టు నుంచి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సహకారంతో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి అభ్యున్నతికి తమవంతు తెలిపారు ఇంతటి ఆర్థిక అభివృద్ధికి కృషిచేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకొనేందుకు ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని తద్వారా రేపల్లె నియోజకవర్గం వైయస్సార్ పార్టీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వంలోనే అర్హులకు సంక్షేమ పథకాలు



పొదిలి, మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. శనివారం స్థానిక తొమ్మిదో వార్డ్‌లో కే అశోక్ కుమార్, కిన్నెర ప్రేమానందం, బూదాల బొన్ని, బూదాల కన్నా ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించా లన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగడుగునా అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు పలువురు వైకాపా నాయకులు పూలమాలు చేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సాని కొమ్ము శ్రీని వాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హనీ మూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా, ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనా రాయణ, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మాదాల వారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్త పులి బ్రహ్మారెడ్డి, రాముల వీడు శ్రీనివాసరెడ్డి,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబ వరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహ బూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవల అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పం చాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసిం హులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు, గుంటూరి పిచ్చిరెడ్డి, దోర్నాల వరలక్ష్మి , ముక్కు శ్రీనివాసరెడ్డి, మైనార్టీ నాయకులు రోటి ఎద్దాని, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా సుకూర్, ముల్లా హసన్ వలి, ముల్లా జాకీర్ , షేక్ రియాజ్ , షేక్ నాసరవలి, షేక్ సందాని, జి దాసు, బూదాల జాన్ ప్రకాష్ , షేక్ ఖాసిం, షేక్ ఖలీల్ పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాల అమలుకు కృషి చేయాలి





రేపల్లె మేజర్ న్యూస్: దేశ ఔన్నత్యాన్ని చాటిన మహనీయులను స్మరిస్తూ విగ్రహాలను పట్టణంలో ఏర్పాటు చేయటం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ రావు అన్నారు.శనివారం పట్టణంలోని ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు వద్ద ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన మహాత్మ గాంధీజీ, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య, ఆంధ్ర రాష్ట్ర అవతరణకై ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ మహనీయులు వారు చేసిన త్యాగాలు గుర్తింపుగా వారి యొక్క విగ్రహాలను భావితరాలకు తెలియజేసేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహనీయుల ఆశయ సాధనకు సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనలే పునాదిగా వైఎస్సార్ సీపీ ఆవిర్భవించింది అన్నారు. పట్టణాభివృద్ధికి ఆర్యవైశ్యులు చేసిన కృషి అభినందనీయమన్నారు గతంలో అంకం చెట్టు వద్ద నుంచి మసీదు వరకు రహదారి చిన్నగా ఉండేదని దాన్ని వెడల్పు చేసేందుకు ఆర్యవైశ్యులు సహకరించడం అభినందనీయమని తద్వారానే ఈ విశాలమైన రహదారిని నిర్మించుకోగలిగామన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, సమన్వయకర్త డాక్టర్ గణేష్, చైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్ లు తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా,గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొమ్మూరి వీరబ్రహ్మేంద్రస్వామి, మున్సిపల్ కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ (పండు) మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల వెంకట పాండురంగారావు,ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు,వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: మొగిలిచర్ల గ్రామంలో జరిగిన పూణే అన్నాస్ పీజీ అధినేత పాలేటి నరేంద్ర గృహప్రవేశ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. మొగిలిచర్లలోని వారి నూతన నివాసంలో శనివారం జరిగిన సత్యదేవుని వ్రత కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్ మిత్ర బృందం, పాలేటి నరేంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో బూచేపల్లి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్త పాలెంలో జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి అక్క కుమారుని వివాహానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, జీ. మోషే, మండల కన్వనర్ టి.సుబ్బా రెడ్డి, వైసీపీ రాష్ట్రా సంయుక్త కార్యదర్శి ఐవి సుబ్బా రెడ్డి, సొసైటి అధ్యక్షులు యాడిక యలమందా రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ వై.శ్రీని వాస్ రెడ్డి సర్పంచ్ మందా శ్యాంసన్, వలి, సుబ్బారావు, పోశం శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ పులి వెంకట కృష్ణా రెడ్డి, సీనియర్ నాయకులు పులి బ్రహ్మ రెడ్డీ, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, పి.దేవదానం తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీ ఫ్యాన్ రెక్కలు ముక్కలవటం ఖాయం



కనిగిరి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపి ఫ్యాన్ రెక్కలు ముక్కలు కావడం ఖాయమని టీడీపి నాయకులు పేర్కొన్నారు. శనివారం ఎన్నికల కమీషన్ సార్వత్రిక ఎన్నికలకు సంభందించి కోడ్ అమలు చేయడం పట్ల స్థానిక అమరావతి గ్రౌండ్ వద్ద టీడీపి శ్రేణులు బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈరోజు నుంచి వైసీపి రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి లభించిందన్నారు. మరో 45 రోజుల్లో పూర్తి స్వేచ్ఛ లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్‌ను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల విధ్వంసక, విద్వేష పాలనతో రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశారని అన్నారు. ఎస్సీ, ఎస్టీకి చెందిన 28 పథకాలు, బీసీకి చెందిన 30 పథకాలు, మైనార్టీలకు చెందిన 11 పథకాలను రద్దు చేసి వందలాదిమందిపై మారణ హోమం సృష్టించిన వైసీపి పాలనకు ముగింపు పలికే సమయం ఈరోజుతో మొదలైందన్నారు. ఐదేళ్లలో మేనిఫెస్టోలో 30శాతం హామీలను కూడా అమలు చేయకుండా అన్ని వర్గాలవారిని వంచించిన జగన్ రెడ్డిని శాశ్వతంగా రాజకీయ సమాధి చేయడం ఖాయంఅన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, షేక్ ఫిరోజ్, తిరుపాలు, బుల్లా బాలబాబు, గుడిపాటి ఖాదర్, షేక్ అహ్మద్, రిజ్వాన్, రవి, కోటా సురేష్, బారా ఇమామ్ తదితరులు ఉన్నారు.

## రామలింగాచారిని సత్కరించిన విశ్వబ్రాహ్మణ నాయకులు





కొండపి, మేజర్‌న్యూస్: అయోధ్యలో కొలువుతీరిన బాలరాముడికి పాదుకలు తయారు చేసిన రామలింగాచారిని కొండపి విశ్వబ్రాహ్మణ సంగం నాయకులు సత్కరించారు. శనివారం కొండపిలో ఆయన్ను శాలువా పూలమాల కప్పి సతకరించారు. ఈ సందర్భంగా రామలింగాచారి మాట్లాడుతూ ఆ బాల కోదండరాముడికి పాదుకలు తయారు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.జ న్మల వరంగా భావి స్తానని ఆయన భావొద్వేగాని కిలోనై చెప్పారు. ఆ యనను సత్కరించిన ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలిపారు.

# బొప్పూడి ప్రజాగళం సభ చరిత్రలో నిలిచిపోతుంది

### - బిజెపి నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

మార్కాపురం, మేజర్ న్యూస్: బొప్పూడి ప్రజాగళం సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని, మూడు పార్టీల ఆధ్వర్యంలో మొదటిసారి ఈ సభ జరుగుతోందని రాష్ట్ర భవిష్యత్ కోసమే ఇప్పుడు ఈ మూడు పార్టీలు పొత్తుపెట్టుకున్నాయి. కుల, మతాలకు అతీతంగా ప్రజలు పొత్తును ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు రాష్ట్ర బీజేపీ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి. నేడు గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడి గ్రామం నందు ఎన్డీఏ కూటమి నేతృత్వంలో జరిగే ప్రజాగళం బహిరంగసభకు విచ్చేస్తున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలనా దక్షతను, గొప్పతనాన్ని డాక్టర్ ఏలూరి వివరించారు. ఇంటిని వదిలిపెట్టి, దేశమే లక్ష్యం. జీవితం మొత్తం దేశం కోసం అంకితం చేసిన మోదీ అంటే పక్కా గ్యారెంటీ అభివృద్ధి అని ఏపీ బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. "సబ్ కా సాథ్, సబ్ కా విశ్వాస్" మంత్రం తో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలనను అందించే దిశగా ఒక కొత్త మార్పుకు శ్రీకారం చుట్టారని ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించారు రామచంద్రారెడ్డి. దేశ సమున్నతమైన చరిత్రను, సంస్కృతిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు తన పదవీ కాలంలో మోదీ అమితమైన శ్రద్ధ తీసుకున్నారని అన్నారు. నిర్ణయాలను డైనమిక్ గా తీసుకుంటూ అంకితభావం మరియు దృఢ నిశ్చయంతో, నరేంద్ర మోదీ శతకోటి మంది భారతీయుల ఆకాంక్ష మరియు ఆశలను ప్రతిబింబిస్తున్నారన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం వినూత్న ఆలోచనలు మరియు కార్యక్రమాల ద్వారా అభివృద్ధి ఫలాలు ప్రతి పౌరునికి చేరేలా కృషి చేసింది. మోదీ వచ్చాకే పాలన బహిరంగంగా, సులభంగా పారదర్శకంగా మారిందని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలు అన్నీ మాద్యం వైపు వెళుతున్నా.. మోదీ చలవతో మనం మాత్రం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉన్నామన్నారు. నరేంద్ర మోదీ గారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోవలని సదా,సర్వదా తత్పరతతో అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఏపీలో పెద్దఎత్తున జాతీయ రహదారుల నిర్మాణం అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ వంటి బృహత్తర కార్యక్రమాలు ఉన్నాయన్నారు. పదేండ్ల ఎన్డీఏ సుపరిపాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన పేదల సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ, మోదీ ప్రభుత్వానికి మద్దతు కూడగడుతూ, ప్రజా దీవెనలు కోసం ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నారని డాక్టర్ ఏలూరి అన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మార్కాపురం, మేజర్న్యూస్: ఏపీఐఐసి చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. మార్కాపురం మండలంలోని గొట్టపడియ గ్రామానికి చెందిన ఇడుగుల నాగిరెడ్డి కుటుంబాలకు 85000 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, మందటి శివారెడ్డి, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను సత్కరించిన పలువురు



మార్కాపురం, మేజర్ న్యూస్: రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నేడు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ మీర్జా షంషేర్ అలీ భేగ్ కు శాలువ కప్పి అభినందనలు తెలిపిన రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్,బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ తదితరులు.

# ఏపీ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా డాక్టర్ ఎం.షంషేర్ అలీభేగ్ నియామకం



మార్కాపురం, మేజర్ న్యూస్: ఏపీ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా డాక్టర్ మీర్జా షంషేర్ అలీ భేగ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం నుండి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీలో కీలక పాత్ర పాత్ర పోషిస్తూ వస్తున్నారు. ఈయన పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు స్పందించి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే 2019 పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోను ముఖ్య భూమిక పోషించారు. ఈయన ప్రస్తుతం వైసిపి రాష్ట్ర సెక్రటరి గా, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా, మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ఈయన పార్టీకి అందించిన సేవలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ షంషేర్ అలీ భేగ్ కు కార్పొరేషన్ లలో అత్యంత కీలకమైన రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టడం విశేషం.వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం డివిజన్లో సామజిక, సేవా దృక్పథంతో డాక్టర్ షంషేర్ అలీభేగ్ విద్యా సంస్థలను స్థాపించడం జరిగింది .



గత 22 సంవత్సరాల క్రితం బి. ఇడి కళాశాలను, అలాగే పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు 2009 లో ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలను కూడా డాక్టర్ షంషేర్ అలీభేగ్ స్థాపించడం జరిగింది.అలాగే డాక్టర్ మీర్జా షంషేర్ అలీభేగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ చలి వెంద్రాలు, మెడికల్ క్యాంపు లు నిర్వహించడం జరిగింది. పేద విద్యార్థులకు సాంకేతిక విద్యలో అనేక రాయిలు కల్పించి వారి విద్యారంగ ఉన్నతికి ఈయన తోడ్పాటును అందించారు. ఎపిపిఎస్ గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మెటీరియల్ అందజేయడమే గాక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇలా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం ద్వారా డాక్టర్ మీర్జా షంషేర్ అలీభేగ్ ఈ ప్రాంత ప్రజల ఆధరాభిమానాల ను చూరగొన్నారు.

# ట్రాఫిక్కు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు

మార్కాపురం,మేజర్ న్యూస్: మార్కాపురం పట్టణంలో రోజురోజుకూ పెరిగిపోతున్న ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల. వెంకటేశ్వర్లు శనివారం ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా



ప్రధాన వీధుల్లో రోడ్ల మీదనే తోపుడు బండ్లు పెట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్న, అదేవిధంగా వాహనదారులు రోడ్ల మీదనే ఎక్కడపడితే అక్కడ పార్కు చేస్తున్న వాటిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానా విధించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ పట్టణంలోని ట్రాఫిక్కు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ లో పాటించాలని ఇష్టం వచ్చినట్లు వాహనాలను పార్కింగ్ చేస్తే జరిమానాలు విధించి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రెహమాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఎంపీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించండి

### - గొట్టిపడియ గ్రామంలో కార్యకర్తల సమావేశంలో ఏపీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి వెల్లడి

మార్కాపురం, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి మార్కా పురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని ఏపీఐఐసి చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి కోరారు. మార్కాపురం మండలంలోని



గొట్టపడియ గ్రామంలోని వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా 123 సార్లు బటన్ నొక్కారు, అందుకుగాను మనము రేపు జరగబోయే ఎలక్షన్స్ లో రెండు బటన్లు లో ఓకటి ఎమ్మెల్యే అభ్యర్థికి,రెండో బటను ఎంపీ అభ్యర్థికి ఓటు వేయాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్న, అభివృద్ధి ముందుకు సాగాలన్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన జంకె వెంకటరెడ్డి

మార్కాపురం, మేజర్ న్యూస్: ఏపీఐఐసి చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు శ్రీ జంకె వెంకట రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. కొనకొనమిట్ల మండలంలోని వద్దిమడుగు గ్రామానికి చెందిన పిన్నిక పిచ్చయ్య కుటుంబాలకు 44,000 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి , మాజీ జడ్పిటిసి సాయి రాజేశ్వరరావు ,మర్రిపుడి ఎంపీపీ వాక వెంకట రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# కొండపిలో కోడ్ కూసింది





కొండపి, మేజర్ న్యూస్ : కేంద్ర ఎన్నికల కమిషన్ శనివారం నుంచి ఎన్నికల ప్రవర్తన నియామవాళి ని అమలులోకి తెచ్చింది. దీనితో మండలంధికారులు అప్రమత్తం అయారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులకు సంబందించిన ఫ్లెక్సీ లు తొలగించడం జరిగింది. దాని తో పాటు, రాజకీయ, ప్రజాప్రతినిధుల విగ్రహాలకు ముసుగులు తొడిగారు. ప్రభుత్వ స్థలలోని ప్రకటన లు వంటి వాటిని అధికారులు దగ్గరుండి తొలగించడం జరిగింది.

# అమరజీవి .. అమర్రహే

కొండపి మేజర్ న్యూస్ : అమర జీవి పొట్టి శ్రీ రాములు అమర్ రహే అంటూ పాఠకులు నినాదాలు చేశారు. శని వారం స్థానిక గ్రంధాలయం లో గ్రంథపాలకుడు బీ. కోటేశ్వరరావు పొట్టి శ్రీ రాములు 123 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. శ్రీరాములు త్యాగనిరతిని కొనియాడారు. కార్యక్రమం లో పలువురు పాఠకులు పాల్గొన్నారు.



# 'ప్రజాగళం' బహిరంగ సభను విజయవంతం చేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి మహాకూటమి ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరుజిల్లా చిలకలూరిపేట సమీపంలో బొప్పూడి వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొననున్న చారిత్రాత్మక ప్రజాగళం బహిరంగసభను విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు టిడిపి జనసేన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు.శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ సైకోపాలన చరమగీతం పాడి జాతీయ ప్రజాస్వామ్య మహాకూటమి ఆధ్వర్యంలో రామరాజ్యం స్థాపనకు రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం రాష్ట్రప్రజలకు బంగారు భవిష్యత్ కల్పించడానికి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అవినీతి దోపిడీతో దెబ్బతిన్న ఆర్థికవ్యవస్థను తిరిగి లాభాలబాటలో నడిపించి రాష్ట్రప్రజలకు సైకోపాలన నుండి సుపరిపాలన అందించడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి టిడిపి జనసేన బిజెపి శ్రేణులకు దిశానిర్దేశం చేసి ప్రజలకు అభివృద్ధి సంక్షేమం గురించి టిడిపి జనసేన బిజెపి ఆధ్వర్యంలో



కూటమి ప్రభుత్వం ఆవశ్యకతను వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, పోకల మాల్యాద్రి, రామకృష్ణంరాజు, పాలకొల్లు వెంకటరెడ్డి, వి.వెంకటనారాయణ, కె.వెంకటకొండయ్య, ఉద్ది రమణయ్య, నాగరాజు, పలువురు పాల్గొన్నారు.

# అసెంబ్లీ అభ్యర్థిగా కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా కొనసాగుతున్న కరణం వెంకటేష్‌బాబును ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించడంతో నియోజకవర్గ ప్రజలు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. స్థానిక రామకృష్ణా పురం క్యాంపు కార్యాలయం నుంచి గడియార స్తంభం కూడలి



వరకు శనివారం కరణం అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ర్యాలి నిర్వహించి, గడియార స్థంభం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించిన అనంతరం బాణా సంచా కాలుస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ తనకు అండగా నిలబడిన చీరాల ఓటర్లు అందరూ నా గెలుపుకు సహక రించాలని కోరారు. నన్ను చీరాల అభ్యర్థిగా ప్రకటించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

చీరాల, మేజర్ న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏరియా హాస్పటల్‌లోని రోగులకు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రోగులకు వాకర్స్



అసోసియేషన్ ప్రతినిధులు పండ్లు పంపిణీ చేశారు. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా హాస్పటల్ సూపరిటెండెంట్ సుభాషిణి మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు జబ్బాలు, పరుపులు, కర్చీఫులతో పాటు మూడు రకాల పండ్లను వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ ప్రసాద్, సుధాకర్‌రావు, ఇస్తర్ల సుభాషిణి మేడూరి శ్రీనివాసరావు, చింతా రమేష్, బధిరీనాథ్, పూర్ణచంద్రరావు, నారాయణ మూర్తి, శ్రీనివాసరావు, రామారావు, బాలగంగాధరరావు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కోటేశ్వరరావు

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహనరెడ్డి పార్టీ రాష్ట్ర కమిటీ పలు విభాగాలకు కార్యవర్గాలను నియమించారు. కొనకనమిట్ల మండలం గనివానిపాడు మాజీ ఎంపిటీసీ సభ్యులు మంచికల చిన కోటేశ్వరరావు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పదవి వచ్చేందుకు సహకరించిన ఏపిఐఐసీ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, కేపి.నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత

పొదిలి,మేజర్‌న్యూస్ : ఏపిఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి చేతుల మీదుగా శనివారం సిం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేశారు. కొనకనమిట్ల మండలం వద్దిమడుగు గ్రామానికి చెందిన పిన్నిక పిచ్చయ్య కుటుంబానికి రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.44వేలు మంజూరైంది. ఈ చెక్కును జంకె వెంకటరెడ్డి చేతుల మీదుగా పిచ్చయ్యకు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్



అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ జడ్‌పిటీసీ సాయి రాజేశ్వరరావు, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కె.నరసింహారావు, వాకా సుబ్బారెడ్డి, శింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మాజీ సర్పంచ్ ఓంకార్, రాములేటి మస్తాన్‌వలి, మాదాలవారిపాలెం శ్రీనివాసరెడ్డి, గుంటూరు పిచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ తప్పనిసరిగా అమలు చేయాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిందని అధికారులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావలి పాటించాలసిందేనని దర్శి ఈ.ఆర్.ఓ యం.వి.ఎస్ లోకేశ్వరరావు తెలిపారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో గల రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగులు వేయాలి అని, పబ్లిక్ ప్రదేశాలలో పార్టీలకు సంబందించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయకూడని అన్నారు. నియామవలి ఉల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె.మధుబాబు, యంపిడిఓ శంకర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 30 కేసులు పరిష్కారం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 30 కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్ చంద్ర తెలిపారు. సంవత్సరం కిందట కుటుంబ కలహాలతో కేసులు పెట్టుకొని విడిపోయిన భార్యాభర్తలు శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో ఇరువురు రాజీ పడి ఒకటైనట్లు తెలిపారు. ఈ లోక్ అద లాత్ వలన మా కుటుంబానికి మేలు జరిగినదని మా సమస్యలకు పరిష్కారం చూపి మా కుటుంబాన్ని కలిసి ఉండేటట్లుగా చేసిన కోర్టువారికి,పోలీస్ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా క్రిమినల్ కేసులు 21, సివిల్ కేసులు6,భరణం కేసులు 3 ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని జడ్జి కె.భరత్ చంద్ర సూచించారు. చిన్న పొరపాటు, క్షణికావేశం కారణంగా గొడవలు, మనస్పర్ధలు పెట్టుకొని కేసులు దాకా వెళ్ళి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కనిగిరి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది ఉన్నారు.



# సేవాదళ్ జిల్లా అధ్యక్షులుగా సంజీవరెడ్డి
# రైతు విభాగం కార్యదర్శిగా బ్రహ్మారెడ్డి

పొదిలి,మేజర్‌న్యూస్ : వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్ మోహ నరెడ్డి పార్టీ రాష్ట్ర కమిటీ పలు విభాగాలకు కార్యవర్గాలను నియమించారు. పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులుగా పొదిలి మండలం ఏలూరు గ్రామానికి చెందిన గుజ్జుల సంజీవరెడ్డిని నియమించారు. అన్నవరం గ్రామానికి చెందిన కొత్తపులి బ్రహ్మారెడ్డిని రైతు విభాగం కార్యదర్శిగా నియమించారు. పదవి వచ్చేందుకు సహకరించిన ఏపిఐఐసీ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, కేపి.నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.





# నేడు జరగనున్న ' ప్రజా గళం ' సభను విజయవంతం చేయండి

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : ఆదివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద గల బొప్పూడి గ్రామం వద్ద జరుగు ప్రజా గళం సభను మండలంలోని తెలుగుదేశం పార్టీ అభిమానులు శ్రేణులు విజయవంతం చేయాలని బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు పిలుపునిచ్చారు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా కంటక పాలనకు చరమగీతం పాడేందుకుటిడిపి శ్రేణులు సమాయత్తం అవ్వాలని ఆయన కోరారు ఈ సభలో తెలుగుదేశం జనసేన బిజెపి అగ్రశ్రేణి నాయకులు పాల్గొంటున్నారని మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు ఈ సభకు భారీగా తరలి రావాలని ఆయన కోరారు ప్రధాని నరేంద్ర మోడీ ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని కావున ఈ సభకు టిడిపి నాయకులు కార్యకర్తలు పాటు జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని ఆయన కోరారు.



# వైభవంగా నవగ్రహ ప్రతిష్ఠాపన

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం నందు నూతనముగా నిర్మించిన నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. ఆలయంలో శాంతి హెూమం, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, కళాన్యాసము, బలిహరణము, గోదర్శనము, పూర్ణాహుతి



కార్యక్రమాలు రావినూతల రమేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయంలో భక్తులకు వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నవగ్రహముల ప్రతిష్ఠాపనలో ఉభయ దాతలుగా దేవకి శ్రీనివాసులు, దేవకి వంశీకృష్ణ, దేవకి బాలకృష్ణ, బాదం వెంకట రమేష్, వెంకట నరసింహారావు, చీతిరాల కృష్ణ, యనుముల శ్రీకాంత్, శివపురం సురేంద్ర, గుత్తి శ్రీధర్ దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. పూజా కార్యక్రమాలను ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఏసి చెంచులు, మండ్ల వెంకటేశ్వర్లు, ఈర్ల గురవయ్య, సంజీవయ్య, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

# ఈవియంలపై అవగాహన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం, శంకరాపురం గ్రామంలో ఓటర్లకు ఈ.వి.యంలపై అవగాహనా కల్పించారు. ఎన్నికల అధికారి శ్రీనివాస రెడ్డి ఈ.వి.యంలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్ల చేత ఓటు ఏ విధముగా ఓటు వేయాలో ఈ.వి.యంలపై చూపించారు. ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు గురి అవ్వద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఎఈ యం.వెంకటేశ్వర్లు, సచివాలయం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమ పాలనను మళ్లీ ఆదరించాలి

**- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల**

**- దద్దాల విజయాన్ని కాంక్షిస్తూ యువత భారీ బైక్ ర్యాలీ**

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్న వైసీపి ప్రభుత్వాన్ని సార్వత్రిక ఎన్నికల్లో ఆదరించాలని కనిగిరి వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కోరారు. కనిగిరి నియోజకవర్గ వైసీపి ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ కనిగిరిలో యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని చెక్పోస్ట్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం ర్యాలీ యం.ఎస్.ఆర్ రోడ్ సుగుణమ్మ సెంటర్ వైఎస్ఆర్ రోడ్ల మీదుగా పామూరు బస్టాండుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపి విజయానికి వైసీపి శ్రేణులు కలసి కట్టుగా పని చేయాలన్నారు. యువకుడినైన తనకు వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమ పాలన సాగాలంటే జగనన్నను తిరిగి అందరం ముఖ్యమంత్రిని చేసుకోవాలని అవసరం ఉందన్నారు. బైక్ ర్యాలీలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసిలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ వైస్



చైర్మన్ మాణిక్యరావు, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యాల జఫన్యా సీనియర్ నాయకులకు ఎస్వి గోవర్ధన్ రెడ్డి, కె.వెంకటరత్నం, ఓకే రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు రసూల్, వైసిపి నాయకులు ములే మాలకొండారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, సిద్ధారెడ్డి, కమతం రమణారెడ్డి, డేవిడ్, ఆదినారాయణ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరామ్ సతీష్, దాసరి మురళి, దేవకి రాజీవ్, నక్క రామకృష్ణ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శీను, గూడూరు లింకన్, కాజా, పిచ్చిరెడ్డి, వైసిపి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి.

## లోకేష్‌ను కలిసిన వెంకటేష్ యాదవ్

పొదిలి,మేజర్ న్యూస్: తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనయుడు టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో శనివారం ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసే ప్రతి ఒక్కరికి అధికారంలోకి వచ్చిన తరువాత



న్యాయం జరుగుతుందని లోకేష్ భరోసా ఇచ్చారు. మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణరెడ్డి విజయానికి కృషి చేయాలని నారా లోకేష్ కోరారు. టిడిపి గెలుపుకు బిసీ సెల్ ఐక్యంగా పని చేస్తామని వెంకటేశ్ యాదవ్ చెప్పారు.

## జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులుగా గుజ్జుల రమణారెడ్డి

**– జిల్లా సేవాదళ్ సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాసరెడ్డి**

పొదిలి,మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులుగా గుజ్జుల రమణారెడ్డి, జిల్లా సేవాదళ్ సంయుక్త కార్యదర్శిగా మందలపు శ్రీనివాసరెడ్డిలు నియమితులయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో తమకు పదవులను అప్పగించారని, తమపై ఉంచిన నమ్మకాన్ని ఎన్నటికీ ఒమ్ము చేయమన్నారు. తమకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి,మార్కాపురం,గిద్దలూరు శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డి,అన్నా వెంకట రాంబాబు,మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డిలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించండి

**- తహశీల్దార్ నాగుల్ మీరా**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి రాజకీయపార్టీల ప్రతినిధులు సహకరించాలని మండల తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎటువంటి వివాదాలకు అతీతంగా ఘర్షణ



వాతావరణం లేకుండా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని అదేవిధంగా ఎన్నికల ప్రచారానికి సమావేశాల నిర్వాహణకు ముందుగా అనుమతి తీసుకోవాలని ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అదేవిధంగా ఇటీవల ఎన్నికల కమీషన్ నూతనంగా 40శాతం అంగవైకల్యం కలిగి ఉన్నవారు 85సంవత్సరాలు వయస్సుపైబడి పోలింగ్ కేంద్రానికి రాలేనివారిని గుర్తించి ఇంటి వద్దనే ముందుగా ఓటువేసే విధంగా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించినట్లు పోలింగ్ కేంద్రంలో జరిగే విధంగానే ముందుగా పార్టీల ఏజంట్లకు సమాచారం ఇచ్చి ఓటువేసే విధానం అవకాశం కల్పించినట్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ప్లెక్సీలు తొలగించాలని ఎన్నికలను ప్రశాంతంగా సజావుగా జరగడానికి ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, ఎంపిడిఓ జి.కృష్ణయ్య, డిటి షలోమీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లెలపాడు గ్రామంలో వెలిగండ్ల జనసేన పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన కనిగిరి నియోజకవర్గ



సమన్వయకర్త వరికూటి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని ప్రజల ఇబ్బందులు పోవాలంటే రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రగోపాల్ రెడ్డి, మండల టిడిపి నాయకులు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, జనసేన నాయకులు మాదాసు రమేష్, రామిశెట్టి సునీల్ కుమార్, ఇండ్ల రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్ లో 126 కేసులు పరిష్కారం

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి కోర్టు భవనముల సముదాయం వద్ద శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 126 కేసులు పరిష్కారం అయ్యాయి. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ కు సీనియర్ సివిల్ జడ్జి బాబూ నాయక్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ



కక్షిదారులు రాజీ పడటం ద్వారా ఇరువర్గీయులు విజయం సాధించినట్లు అవుతుందన్నారు. అదాలత్ లో రాజీ పడిన కేసులు తిరిగి అప్పీల్ కు అవకాశం లేదన్నారు. శనివారం జరిగిన లోక్ అదాలత్ లో 16 సివిల్ కేసులు, 96 క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు మూడు పరిష్కారం అయ్యాయి. వీటితోపాటు నగదు కు సంబంధించిన కేసులలో 61.25 లక్షల నగదు కు పరిష్కారం జరిగింది.

## మోహిద్దీన్‌పురం గ్రామంలో పట్టపగలే చోరీ

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పట్టపగలే రెండు గృహాల్లో చోరీ జరిగిన సంఘటన అర్ధవీడు మండలం మోహిద్దీన్ పురం గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన దూదేకుల పెద్ద కాశయ్య, చిన్న కుమారుడు రంజాన్ గృహాల్లో దొంగలు బీభత్సం సృష్టించారు. పెద్దకాశయ్య దంపతులతో పాటు చిన్న కోడలు ఉదయాన్నే పొలం పనులకు వెళ్లారు. పదింటి సమయంలో దొంగలు రెండు ఇళ్ల తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. గ్రామం శివారు వరి మాగాణులకు సమీపంలో ఇళ్లు ఉండటంతో గమనించే వారు లేకపోయారు. దీంతో ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు రెండు బీరువాల తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడినట్టు సమాచారం. రెండు గృహాల్లో సుమారు 10



తులాల బంగారు రూ.50 వేల నగదు అపహరించినట్లు సమాచారం. పొలం పనులు పూర్తి చేసుకుని ఇంటికి రావడంతో తలుపులు తెరచి ఉండటంపై దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్సై అనిత తమ సిబ్బందితో కలసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. స్థానికుల నుంచి వివరాలు సేకరించిన అనంతరం ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జెండాచెట్టు యువత

కొండపి, మేజర్‌న్యూస్: రాష్ట్ర పురపాలక శాఖమంత్రి, కొండపి వైసీపీ ఇంచార్జి అదిమూలపు సురేష్‌ని కొండపి జెండా చెట్టు యువత శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో కాసేపు



మాట్లాడారు. రాబోయే ఎన్నికలో సురేష్ విజయానికి కృషి చేస్తామని యువకులు చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువా, పూలమాల వేసి యువకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో యామవరపు వసంతరావు మాట్లాడుతూ మంత్రి సేవలు కొండపి నియోజకవర్గానికి ఎంతో అవసరం అన్నారు.

## గృహప్రవేశంలో కోడెల

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో జరిగిన గృహప్రవేశం కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్ స్వర్గీయ



కోడెల శివ ప్రసాద్ తనయుడు టిడిపి నాయకులు కోడెల శివ రామ్ పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన కొర్రపాటి కోటేశ్వరరావు, అర్చన, కొర్రపాటి సుధాకర్ రావు, పద్మజ దంపతులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన సత్య నారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులతో మాట్లాడారు. శివరాంను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు.







# ప్రకాశంలో టిడిపి 'తగ్గేదెలే'

**వైకాపా ఎంపి 'మాగుంట' రాకతో ప్రకాశంలో తిరగబడ్డ రాజకీయం**

**టిడిపిలో ఫుల్ జోష్, పశ్చిమలో యూటర్న్ తీసుకున్న వైసిపి క్యాడర్**

**భారీ కాన్వాయ్‌తో ఒంగోలు నుంచి ఉండవల్లికి మాగుంట అనుచరవర్గం**

**చంద్రబాబు సమక్షంలో మాగుంట కుటుంబం టిడిపి తీర్థం**

**బాచిన చెంచు గరటయ్య, కృష్ణచైతన్య, మాగుంట వర్గం టిడిపిలోకి చేరిక**

**పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికిన అధినేత చంద్రబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలుగు దేశం పార్టీలోకి చేరారు. శనివారం ఉండవల్లిలోని నివాసంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మాగుంట, కుటుంబ సభ్యులతో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తనయుడు మాగుంట రాఘవరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే బాచిన గరటయ్య, బాచిన కృష్ణచైతన్య, చీరాల మాజీ ఎమ్మెల్యే పాలేటి రామారావు, కావలి మాజీ ఎమ్మెల్యే ఒంటేరు వేణుగోపాల్‌రెడ్డి, మాగుంట అనుచరులు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. చంద్రబాబు నాయుడు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ రోజు ఒక శుభ దినం, ఎన్నికల



కోడ్ వచ్చింది. ఇక ఎవరూ భయపడే పరిస్థితి లేదు. ఆదివారం ప్రజాగళం పేరుతో చిలకలూరిపేటలో బహిరంగ సభతో చరిత్ర సృష్టించబోతున్నామన్నారు. ఒంగోలు ఎంపీ స్థానంలో టీడీపీ గెలుపు ఖాయమన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి రాకతో జిల్లాలో రాజకీయ తిరగబడింది. ఒంగోలు ఎంపీ స్థానంలో గెలుపు టీడీపీదే కాబోతోంది. దర్శి నియోజకవర్గంలో కూడా ఉమ్మడి అభ్యర్థిని త్వరలోనే నియమిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. జిల్లాలో మాగుంట కుటుంబానికి జిల్లాలో మంచి పేరు ఉంది, ఆ కుటుంబం టిడిపిలోకి రావడం మంచి సుభపరణామమన్నారు.

### భారీ కాన్వాయ్‌తో...

ఒంగోలు నుండి భారీ కాన్వాయ్‌తో ఉండవల్లి చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. సుమారు 500 వాహనాల్లో 2,500 అభిమానులు, నాయకులు మాగుంట వెంట బయలుదేరి పార్టీలోకి చేరారు. పశ్చిమ ప్రాంతంలో వైసిపి శ్రేణులు యూటర్న్ తీసుకొని మాగుంటకు జై కొట్టారు. మాగుంటతో పాటు చంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మాగుంట రాకతో కొత్త జోష్ సంతరించుకుంది. జిల్లాలో సైకిల్ హవాను ఎవ్వరూ ఆపలేరని స్పష్టమౌతోంది.







## బొప్పూడి ప్రజాగళం సభకు సర్వం సిద్ధం

**పొత్తు తర్వాత తొలి సభ కావడంతో ప్రాధాన్యత**

**త్రిమూర్తుల భరోసా కోసం ఆసక్తిగా ప్రజలు**

**10 లక్షలకు పైగా రానున్నట్టు అంచనా, విస్తృత ఏర్పాట్లు**

**సభా ప్రాంగణంలో 20 భారీ ఎల్‌ఈడి స్క్రీన్లు**

**5 వేల మంది పోలీసులతో బందోబస్తు, తనిఖీలు**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

మూడు పార్టీల నాయకుల నిర్విరామ కృషితో చిలకలూరిపేటలోని బొప్పూడి ప్రజాగళం సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేదిక నిర్మాణం పూర్తికావడంతో ఎన్ఎస్‌జి అధికారులకు అప్పగించారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ప్రజాగళం సభకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. మూడు పార్టీల పొత్తు తర్వాత నిర్వహిస్తున్న తొలి సభ కావడంతో జాతీయ మీడియా ప్రత్యేక దృష్టిసారించింది. రాష్ట్ర భవిష్యత్తుకు దశ-దిశ నిర్దేశించనున్న ప్రజాగళం సభ, త్రిమూర్తుల భరోసా కోసం రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వేదికపై టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులకు అవకాశం, ఒక్కో పార్టీకి 10 మంది చొప్పున అనుమతి లభించింది. జగన్ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్ర పునర్నిర్మాణానికి మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రూట్ మ్యాప్ ప్రకటించే అవకాశం ఉన్నట్టు స్పష్టమవుతోంది. ప్రధాని మోడీ కోసం 3 హెలీప్యాడ్లు, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, ఇతర నేతల కోసం మరో 3 హెలీప్యాడ్లు సిద్ధం చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి 10 లక్షల మందికి పైగా ప్రజలు హాజరవుతారన్న అంచనాతో ప్రాంగణంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. సభా ప్రాంగణంలో త్రిమూర్తుల (మోడీ, చంద్రబాబు, పవన్) ప్రసంగాలను వీక్షించేందుకు 20 భారీ ఎల్ ఈడి స్క్రీన్లు సిద్ధం చేశారు. భారత వాయుసేన హెలీకాప్టర్లపై సభా ప్రాంగణానికి వచ్చి ప్రధాని మోడీ భద్రతా సిబ్బంది ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రజాగళం సభా ప్రాంగణంలో 5వేల మంది పోలీసులతో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు, జాగిలాలతో అణువణువు తనిఖీలు ఇప్పటికే చేపట్టారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుంచి భారీ సంఖ్యలో సభకు హాజరవుతున్నారు.

## తెదేపాలోకి గరటయ్య, కృష్ణచైతన్య

**వందలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు**

**పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు**

పంగులూరు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, మాజీ శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య శనివారం ఉండవల్లి చంద్రబాబు స్వగృహంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వందలాది నాయకులు కార్యకర్తలు తో తరలి వచ్చి చంద్రబాబు సమక్షంలో గరటయ్య కృష్ణచైతన్యలు పార్టీలో చేరారు. వారిని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికలలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రక అవసరమన్నారు. వీరితో పాటు బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షులు, బల్లికురవ మండల పార్టీ అధ్యక్షులు చింతల పేరయ్య చౌదరి, పంగులూరు మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ యర్రం శ్రీనివాసరెడ్డి, సంతమాగులూరు మండల పార్టీ అధ్యక్షులు చింత రామారావు, కొరిశపాడు మండల పార్టీ అధ్యక్షులు రావి శ్రీధర్, పంగులూరు జడ్పీటీసీ సభ్యులు రాయిని ప్రమీల వెంకట





సుబ్బారావు, కొరిశపాడు ఎంపీపీ సాధినేని మస్తాన్ రావు, అద్దంకి పట్టణ నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సంధిరెడ్డి రమేష్, 19 వార్డు కౌన్సిలర్ యేజెండ్ల నాగరాజు, అద్దంకి పట్టణం 18 వార్డ్ మహిళా నాయకురాలు కావూరి నాగమ్మ, తూర్పు కొప్పెరపాడు సర్పంచ్ యనికపాటి శ్రీనివాసరావు, బొమ్మనంపాడు ఎంపిటీసీ కామేపల్లి హనుమంతరావు, అలవలపాడు సర్పంచ్ షేక్ జక్రయ్య, కశ్యపురం సర్పంచ్ దూళిపాళ్ళ వెంకటరావు, నక్కబొక్కలపాడు సర్పంచ్ దూళిపాళ్ళ బుల్లి రామయ్య, కె.రాజుపాలెం సర్పంచ్ అమరనేని రమేష్, ఎంపీటీసీ గుంజి జీవరత్నం, అద్దంకి నియోజకవర్గం ముఖ్య నాయకులు బల్లికురవ మండల రైతు విభాగం అధ్యక్షులు దీవె రామాంజనేయు లు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చింత శ్రీధర్, మాజీ ఎంపీపీ గోరింట్ల శివాజీ, చందలూరు నాయకులు పెంట్యాల వీరాంజనేయులు, సుధాకర్, గుండపనేని సుబ్బారావు, జనకవరం పిఎసిఎస్ మాజీ చైర్మన్ రావూరి రంగారావు, చిలుకూరి సాంబశివరావు, జాగర్లమూడి సుబ్బారావు, పంగులూరు యువ నాయకులు నాని, చిలుకూరి హరికృష్ణ అలవలపాడు సీనియర్ నాయకులు, మొచ్చు సుబ్బారావు, కాటూరి శ్రీనివాసరావు, మన్నే శ్రీను, మన్నే సిద్దార్థ, మన్నే వేణు, పబ్బ అఖిల్, నీలం నాగేంద్ర, రవి, రాజ్‌కుమార్, చంద్రబాబులు పార్టీలో చేరారు.

## పాఠశాలకు రూ.3.50 లక్షలు విలువచేసే వస్తువులు అందజేత

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: చీమకుర్తి మండలంలోని పి.నాయుడుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు శనివారం ఏ.పి.మిడ్‌వెస్ట్ గ్రానైట్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.3.50 లక్షలు విలువచేసి వాటర్‌ప్లాంట్, టేబుల్స్, కుర్చీలు, కంప్యూటర్, సీలింగ్ ఫ్యాన్, ఇన్వర్టర్ బ్యాటరీ తదితర వస్తువులను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి గ్రానైట్ కంపెనీ జి.ఎం.అనిల్ కుమార్, ఇన్‌చార్జి హెచ్.ఎం.కె.రాజేంద్ర ప్రసాదు, మాష్టరు బొంతా ఏసుదాసు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాత గొడవల నేపథ్యంలో ఇంటి ఆరు బయట నిద్రిస్తున్న వ్యక్తిపై కత్తితో దాడి?



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మిలింగం గ్రామంలో పాత గొడవల నేపథ్యంలో ఇంటి బయట ఆవరణలో నిద్రిస్తున్న రాజేంద్రప్రసాద్‌పై అదే గ్రామానికి చెందిన చిన్నరవణయ్య కత్తితో దాడికి పాల్పడ్డాడు. కత్తి దాడిలో తీవ్రంగా గాయపడ్డ రాజేంద్రప్రసాద్‌ను కుటుంబ సభ్యులు కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం రాజేంద్రప్రసాద్‌ను నరసరావుపేటకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

## దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం ప్రతి ఒక కార్యకర్త కష్టపడాలి

**- చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం జెడ్పీటీసీ ఆఫీసులో బూత్ లెవల్ కమిటీలతో సమవేశం నిర్వహించి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మనందరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం సాహసిక్తుల కృషి చేయాలని అన్నారు. జగనన్న ప్రవేశపెట్టి పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వివరించాలి అన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితేనే ఈ పథకాలన్నీ వస్తాయి అభివృద్ధి జరుగుతుంది. మన బతుకులు మార తాయని ప్రతి ఇంటికెళ్లి వివరించాలని నాయకులకు దిశా నిర్దేశం చేసిన రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్పీటీసీ సంఘ అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంతక తిరుపతిరెడ్డి, ఎంపీపీ, రమణ తిరుపతిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రోటరీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను అద్దంకి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడానికి ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ పూర్వపు అధ్యక్షులు సంది రెడ్డి శ్రీనివాసరావు, చుండూరి మురళి సుధాకర్, కోశాధికారి కొల్లా భువనేశ్వరి, జ్యోతి చంద్రమౌళి, మహమ్మద్ రఫీ, తమ్మన శ్రీనివాసరావు, బాబూజీ, తదితరులు ఉన్నారు.



## టిడిపిలో చేరిన వైసిపి ఉప సర్పంచ్ వై.కాశి రెడ్డి

తాళ్లురు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైసీపీలో ఉన్న ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి అనుచరులు మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డితో కలిసి తెలుగు దేశం పార్టీలో చేరారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కండవా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. తూర్పు గంగవరం గ్రామఉ సర్పంచ్ వై.కాశీరెడ్డీ అనుచరులు భారీ సంఖ్యలో సైకిల్ ఎక్కారు.



# పార్టీ కోసం కష్టపడండి.... పార్టీని గెలిపించండి : మంత్రి ఆదిమూలపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సాదువారిపాలెం గ్రామంలో డి.శ్రీనివాసులు నాయకులతో కార్యకర్తలతో రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు శనివారం కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో చేపట్టారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచి గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు కృషి పట్టుదలతో పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జండా ఎగరవేరేందుకు గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి ఐక్యమత్యంతో పార్టీని బలోపేతం చేయాలన్నారు. మీతో ఉంటా మీతో కలిసి తిరుగుతా జగనన్న మీ వద్దకు పంపించాడు. కొండేపి నియోజకవర్గం నుంచి తాను పోటీ చేయు చేస్తున్నారన్నారు. కార్యకర్తలు, నాయకులు ఈ గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటుకు వేయించే విధంగా కృషి పట్టుదల చేయాలన్నారు. నిదానంగా ప్రజల వద్దకు పరిపాలన పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి అనే అని మరోసారి గుర్తు చేశారు. మీకు ఏ సమస్య వచ్చినా నేను ఉన్నాను. మీరు ప్రజల వద్దకు ఓటు వేయించే కార్యక్రమం నిమగ్రిమావాళి అని మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూమాడు గ్రామ వైసిపి నాయకులు కే.శేషారెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలకు రూ.3.50 లక్షలు విలువచేసే వస్తువులు అందజేత

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: చీమకుర్తి మండలంలోని పి.నాయుడుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు శనివారం ఏ.పి.మిడ్‌వెస్ట్ గ్రానైట్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.3.50 లక్షలు విలువచేసి వాటర్‌ప్లాంట్, టేబుల్స్, కుర్చీలు, కంప్యూటర్, సీలింగ్ ఫ్యాన్, ఇన్వర్టర్ బ్యాటరీ తదితర వస్తువులను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి గ్రానైట్ కంపెనీ జి.ఎం.అనిల్ కుమార్, ఇన్‌చార్జి హెచ్.ఎం.కె.రాజేంద్ర ప్రసాదు, మాష్టరు బొంతా ఏసుదాసు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: చీమకుర్తి పట్టణ పరిధిలోని ఎపెక్స్ స్కూల్ దగ్గరలోని రైస్ మిల్లు వద్ద శనివారం రూ.5 లక్షలు విలువ చేసే 100 కె.వి.ఏ నూతన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్‌ను విద్యుత్తు శాఖ డి.ఇ.ఇ.డి.వి.క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయటం వల్ల విద్యానగర్, ఎపెక్స్ స్కూల్ తదితర ఏరియాలల్లో లో ఓల్టేజి సమస్య ఉండదని విద్యుత్తు శాఖ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తుశాఖ సబ్ ఇంజనీర్ పి.గోపి, కాంట్రాక్టర్ జి.మాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల తాయిలాలు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్న సమాచారంతో శనివారం మధ్యాహ్నం నుంచే వైకాపా నాయకులు తాయిలాలను పంపిణీ మొదలుపెట్టేసినట్లు చీమకుర్తి పట్టణంలో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. చీమకుర్తి పట్టణంలోని ఒక ఫంక్షను హాలులో వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసినట్లు వారికి ఎన్నికల తాయిలాలు పంపిణీ చేపట్టినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ఎన్నికల తాయిలాలు పంపిణీలో వైకాపా నాయకులు ఒకడుగు ముందే ఉన్నట్లు టీ షాపులు, బంకుల వద్ద చర్చించుకోవటం గమనార్హం.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**- చెక్కులు పంపిణీలో కన్వీనర్ చంద్రశేఖర్ రావు**



బల్లికురవ, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని బల్లికురవ మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర్ రావు,జెడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన చింతల కృష్ణవేణి రూ.250000లు, తంగిరాల రమాదేవి రూ.18వేలు, కొనిదెన గ్రామానికి చెందిన జెంద్రజుపల్లి పెద్దమ్మ రూ.24వేలు, కూకట్లపల్లి గ్రామానికి చెందిన వెంపరాల సుబ్బారావు రూ.21వేలు, మల్లాయపాలెం లేమాటి హరిబాబు రూ.220000లు, కొప్పెరపాడు బండారు శ్రీను రూ.14వేలు, ముక్తేశ్వరం కుంచాల వెంకట్రావు రూ.50వేలు సీఎం సహాయనిధి చెక్కులను బల్లికురవ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా డబ్బులు మంజూరయ్యాయి అన్నారు. పేదల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిసలు కృషి చేస్తున్నారనరు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని దృడ సంకల్పంతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఆరోగ్యశ్రీతో అనేక కుటుంబాలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ గుడిపాడు సర్పంచ్ పసల అంజలి నాగేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, మంచాల శ్రీనివాస రెడ్డి, కే.శంకర్ రెడ్డి, మద్దినేని అశోక్ తదితరులు ఉన్నారు.

## ఆత్మ బలిదానంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన పొట్టి శ్రీరాములు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో, కొన్ని పాఠశాలలలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పొట్టి శ్రీరాములు పార్కులో ఉన్న విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కె.వి.జగన్ బాబు ఆధ్వర్యంలో, కలుజువ్వలపాడు పంచాయతీలోని లింగారెడ్డి కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి, లక్ష్మక్క పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జగన్ బాబు ఆధ్వర్యంలో అమరజీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 56 రోజులు కఠోరమైన నిరాహార దీక్ష చేసి ప్రాణాలను పోగొట్టుకున్నాడన్నారు. ఆయన మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఏర్పడిందన్నారు. ఆ మహానుభావుని జీవిత విశేషాలను పిల్లలకు ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. అలాంటి మహానుభావుల జీవిత సారాంశాలను తెలుసుకొని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు దేశ ఔ న్నత్యానికి పాటుపడాలని గ్రామ ప్రజలకు, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.జగన్ బాబు, లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.మౌలాలి, ఎస్కే షేక్షావలి, షేక్ షూకూర్, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌లో 120 కేసులు పరిష్కారం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కోర్ట్ ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 120 కేసులు పరిష్కరించబడ్డాయి. అందులో సివిల్ కేసులు 20, క్రిమినల్ కేసులు 70, చెక్ బౌన్స్ కేసులు 7,మనోవర్తి, గృహహింస కేసులు 13, బి.యస్.ఎన్. యల్ కేసులు 10. మొత్తం 120 కేసులకు కలిపి 71 లక్షల 10 వేల 874 రూపాయల లావాదేవీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ, లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు జి.ఆనంద్ కుమార్, ఎం.పిచ్చయ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సెయింట్ ఆన్స్ ఫార్మసి ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సభ




వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి, చీరాలలో బి.ఫార్మసి ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు 'ఫార్మా సయోనార 2కె24' వీడ్కోలు సభ నిర్వహించారని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో హెల్త్ కేర్ ఇండస్ట్రిలో ఫార్మసి 3వ స్థానంలో ఉన్నదని, భారత దేశంలో 10 లక్షలకు పైగా ఫార్మసిస్టులు తమ సేవలను అందజేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు నాలుగు సంవత్సరాలు ఫార్మసి చదివేటప్పుడు ఎంత క్రమశిక్షణతో మెలిగారో అదే క్రమశిక్షణతో ఫార్మసి విద్య పూర్తి అయిన తరువాత మంచి క్రమశిక్షణతో జీవితంలో పురోభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. విద్యార్థులు జన్మనిచ్చిన తల్లితండ్రులను, విద్య నేర్పిన గురువులను, పుట్టిన వూరిని మరచిపోరాదని తెలిపారు. విద్యార్థులు కాలేజి విడిచి వెళ్తుతున్నందుకు ఒక ప్రక్క విచారంగా, మరొక ప్రక్క వారి లక్ష్యాలను సాధిస్తున్నందుకు ఆనందంగాను ఉన్నదన్నారు. ఈ విధ్యార్థులు మా హృదయాలను చెరగని ముద్రవేశారని అది ఎప్పుడు అలాగే ఉంటుందని అన్నారు. కార్యక్రమమును వైభవంగా చేసిన అధ్యాపకులను, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు ఆఖరి సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. 4వ సం. చదువుతున్న విద్యార్థులు మాట్లాడుతూ ఈ కాలేజిలో చదువుకున్న రోజులు జీవితంలో మరపురానిరోజులని, జీవితంలో అభివృద్ధి పదంలో ఎలా నడచుకోవాలో నేర్పిందని తెలిపారు. ఫార్మసి విద్యను అభ్యసించటానికి కావలిసిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించిన మానేజ్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భముగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డా.సి.సుబ్బారావు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ డా.మొయిద వేణుగోపాలరావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణమూర్తి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## వెల్లటూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమర జయంతి వేడుక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా మండలంలోని వెల్లటూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వెల్లటూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపము వద్దగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తాగునీటి కుండలను పలువురికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ నంబూరు నాగభూషణ రావు,వెల్లటూరు వాసవి క్లబ్ అధ్యక్షులు నాగళ్ళ ఆంజనేయులు కార్యదర్శి కొత్తమాసు పవన్, కోశాధికారి అన్నవరపు వెంకటేశ్వరరావు,నంబూరు మణికంఠ,సుగ్గుల ప్రసాద్,కూరాళ్ల మాధవ తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్టీఆర్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ కళాశాలలో..



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం డాక్టర్ ఎన్టీఆర్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ కళాశాలలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించిన అనంతరం డాక్టర్ బి జాన్ వెస్లీ ఇంచార్జ్ అసోసియేట్ డీన్ మాట్లాడుతూ మహా త్ముల జన్మదినం జరుపుకోవాలని ప్రతి ఆంధ్రుని బాధ్య త అని ఆయన సిద్ధాంతాలు పట్ల నమ్మకం కలిగి ప్రవర్తిం చాలని వారి జీవిత విషయాలను విద్యార్థులంతా తప్పక చదవాలని, నేటి యువతకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరా ములు జీవితమే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ జాన్ వెస్లీ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన షరీఫ్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో సచివాలయంలో ఇంజనీర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దివ్యకు వివాహం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న డెమోక్రసీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ శనివారం వివాహంకు హాజరై ఇంజనీరింగ్ అసిస్టెంట్ దివ్యకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. నిండు నూరేళ్లు పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలంటూ డెమోక్రసీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షరీఫ్ ఆశీర్వదించారు.

## నూతన తహసీల్దార్‌గా పి.కృష్ణకాంత్ బాధ్యతలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం తహసీల్దార్ అశోక్ వర్ధన్ పదవి విరమణ తదుపరి శనివారం బాపట్ల జిల్లా కలక్టరేట్‌లో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ విధులు నిర్వహించు పి.కృష్ణ కాంత్ బదిలీపై వేటపాలెంలో తహసీల్దార్‌గా రావడం జరిగింది. కార్యాలయ సిబ్బంది వారిని పుష్పగుచ్ఛంతో ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కన్యకాపరమేశ్వరి అమ్మవారి ధ్వజస్తంభం పునః ప్రతిష్ట



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో వేంచేసి ఉన్న కన్యకా పరమేశ్వరి అమ్మవారి నూతన ఆలయ ప్రాంగణంలో ఈనెల 20వ తేదీన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని రేపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్యవైశ్య సంఘ నాయకులు తూనుగుంట్ల కాశి విశ్వనాథ గుప్తా తెలిపారు. శనివారం అంకమ్మ చెట్టు వద్ద ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య ప్రముఖుల విగ్రహాల ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు వెడల్పు పక్రియలో భాగంగా కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవాలయం కొంత భాగం రోడ్డు వెడల్పులో పోవడం వల్ల రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కృషితో తిరుమల తిరుపతి దేవస్థానం వారు 25 లక్షల రూపాయలను నూతన ఆలయం నిమిత్తం మంజూరు చేశారని వాటితో ఆలయం నిర్మాణం పూర్తి చేసామని అనంతరం ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించుకోవడానికి ముహూర్తం నిర్ణయించామని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని గుప్తా కోరారు.

## రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన మంత్రి మేరుగు నాగార్జున



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తెల్లబాడు-దొడ్డవరం గ్రామంలో, శనివారం మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.ముందుగా గ్రామంలోని వైయస్సార్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో గల రైతు భరోసా కేంద్రాన్ని, 15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ఉన్నం ప్రసీద నాగార్జునను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా నందిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మండవ అప్పారావు, జడ్పిటిసి తేళ్ల పుల్లారావు, జెసిఎస్ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాసరావు, కొత్త సుమన్, ఎంపీటీసీ మేరీగ పద్మ, మేరీగా చిన్న వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఎమ్మెల్యే అన్నా సమక్షంలో వైసీపీ లో చేరిన 18 బ్లాక్ టీడీపీ నాయకులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో మార్కాపురం పట్టణంలోని 18 బ్లాక్ కు చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.శనివారం మార్కాపురం పట్టణములోని గోకుల కాలనీకి చెందిన ఏరువ శ్రీనివాసులు(బంకు శ్రీను),తగరపు ఆదినారా యణ, గోవిందు యాదవ్, మహిళలు,పలువురు టీడీపీ నాయకులు వైసీపీ లో చేరగా వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి అన్నా రాంబాబు గారు వారికీ పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ లో చేరినవారు మాట్లాడుతూ జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయానికి దోహదపడతాయన్నారు. ఈ ఎన్నికల్లో మార్కాపురం నుండి పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు విజయానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

## వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే బిఎన్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పలు గ్రామాల్లో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. మద్ధిరాలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కాటా శేషయ్య కుమారుడు వివాహ వేడుకలు శనివారం జరిగాయి. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్, బాపట్ల పార్లమెంటు అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ నూతన దంపతులు శ్రీనాథ్ అరుంధతిలను ఆశీర్వదించారు. అనంతరం కే తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల నరేష్ కుమార్తె యశస్వి ఓణీల వేడుకల్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు ,నాయకులు గుమ్మడి సాయిబాబా, కాకర్ల లక్ష్మీ వరప్రసాద్, పెనుబోతు సునీల్, నెప్పల శివ కృష్ణ, స్వర్ణ కిషోర్, తక్కెళ్ళపాడు సర్పంచ్ నూతలపాటి రామ్మోహన్ రావు, చావా శేఖర్ బాబు పాల్గొన్నారు.

## వైకాపాకు ఓట్లు వేయించండి

- వాలంటీర్లతో ముఖాముఖిలో మంత్రి మేరుగ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో వాలంటీర్లు వైకాపాకు ఓట్లు వేయించాలని సంతనూతలపాడు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మంత్రి మెరుగు నాగార్జున సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వాలంటీర్లతో మంత్రి మేరుగ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఇన్ని రోజులు ప్రభుత్వ పథకాలను సక్రమంగా ప్రజలకు చేరుస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పని చేశారని అభినందించారు. అలాగే మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు గ్రామాల్లో తమ పార్టీకి ఓట్లు వేసేలా కృషి చేయాలని వాలంటీర్లకు సూచించారు. అనంతరం పంచాయతీల వారీగా వాలంటీర్లకు తాయిలాలను అందజే శారు. కార్యక్రమంలో నాయకులు నలమలపు కృష్ణారెడ్డి, పోలవరపు శ్రీమన్నారాయణ, ఓబుల్ రెడ్డి తదితరులు న్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షునిగా వరపర్ల మోషే

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా వరపర్ల మోషే నియమితులైయ్యారు. శనివారం ఒంగోలులోని డీసీసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి చేతుల మీదగా మోషే నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ నా ఈ పదవికి కారకులైన ఆల్ ఇండియా కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కోఆర్డినేటర్ కొప్పుల రాజుకి రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ సాకే శంకర్‌కి ఏఐసీసీ సెక్రెటరీ తమిళనాడు ఇంచార్జ్ డాక్టర్ సిరివల్ల ప్రసాద్‌కి రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన ఉద్దండి మల్లికార్జున రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, అధికార ప్రతినిధి మన్నెం ప్రసన్నరాజు, పఠాన్ కరిముల్లా, ఉంగరాల శ్రీనివాసరావు, ఎస్.కె రసూల్, ఎస్కే కరీముల్లాలతో పాటు పార్టీ శ్రేణులు మోషేకి అభినందనలు తెలిపారు.

## పది పరీక్షలకు 679 మంది విద్యార్థులు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : 2023-24 విద్యా సంవత్సరానికి మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 679 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు సమాచారం. ఈ పరీక్షలపై కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని ఎం. శ్రీదేవిని వివరణ కోరగా కొత్తపట్నం హైస్కూల్లో ఏ బి అను రెండు పరీక్షా కేంద్రాలు ఉన్నాయని, వానీలో సుమారు 481మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. మండలంలో కొత్తపట్నం హైస్కూల్లో మోటుమాల (21), గవాండ్లపాలెం(48), ఆలూరు(31), అల్లూరు(37), కొత్తపట్నం (251), కేజీబీవీ (37), శ్రీవాణి విద్యానికేతన్ (30), ఏడు పాఠశాలలకు చెందిన 481 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఏ కేంద్రంలో 253 మంది రెగ్యులర్ విద్యార్థులు 18 మంది ప్రైవేట్ విద్యార్థులు, బి కేంద్రంలో 240 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరు అవుతా రన్నారు. అలాగే ఈతముక్కల హెచ్ఎం పెంచుకున్న మాట్లాడుతూ ఈతముక్కల నుండి 155 మంది రెగ్యులర్ విద్యార్థులు, వల్లూరు జడ్.పి.హెచ్.ఎస్ నుండి 35 మంది పరీక్షకు హాజవుతారు అన్నారు. విద్యార్థిని విద్యార్థులందరికీ హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగిందని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి తెలిపారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

- ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బి.హరిబాబు -



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు అమర దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ బి.హరిబాబు ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా విశిష్ట అతిథి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజమోహన్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1930 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జి.సోమశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలమణి పొట్టి శ్రీరాములు ఆశయాలను వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమప్తంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

## సోమవారం జరిగే స్పందన కార్యక్రమం రద్దు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లాలో మరియు మండలాల్లో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ శనివారం విడుదల చేసిందని, దీనితో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన తెలియజేశారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించి స్పందనలో అర్జీలుఇవ్వడానికి రావద్దని ఆయన ఆప్రకటన తెలియజేశారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు గ్రామంలోని పార్కు వద్దనున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు కొంజేటి వెంకట సురేష్ బాబు, మోటుమర్రి నాగేశ్వరరావు, అమరా వేణు, దేసు రవి సుధాకర్, పులకణం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.





# కమ్యూనిటీ హాలు భవనం ప్రారంభం

బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే అజెండాగా మారుమూల గ్రామాలలో సైతం ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారు అని జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, బల్లికురవ మండల కన్వీనర్ ముద్దపాటి చంద్రశేఖర రావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన బల్లికురవ ఎస్సీ కాలనీలో 15 లక్షల జిల్లా పరిషత్ సాధారణ నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామాలలోని ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీలక తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ జనారంజక పాలన అందిస్తు న్నారన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మరొకసారి జగనన్నను ముఖ్య మంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేకు శ్రీనువలి, పసల నాగేశ్వరరావు, జి.వెంకటరామి రెడ్డి, మద్దినేని అశోక్, కే.శంకర్ రెడ్డి, మంచాల శ్రీనివాస్ రెడ్డి, చల్లగుండ్ల కోటిస్వామి, షేక్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి నిద్రించే ముందు ఈ అలవాట్లు కలిగి ఉంటే, ఉదయం అందంగా నిద్రలేస్తారు..

మీ చర్మం ఎప్పుడూ ఆఫ్ డ్యూటీ కాదు. మీరు నిద్రపోతున్నప్పుడు కూడా, మీ చర్మంలోని కణాలు నిరంతరం పనిచేస్తుంది, రాత్రిపూట మరమ్మతు చేస్తుంది. కాబట్టి మీరు నిద్రపోతున్నప్పుడు దానికి అవసరమైన అంత సహాయాన్ని ఎందుకు ఇవ్వకూడదు, కాబట్టి మీరు తాజాగా మరియు రిలాక్స్‌గా కనిపిస్తారు. మీ చర్మం బొద్దుగా మరియు మెరుస్తూ కనిపించాలంటే, మీరు అనుసరించాల్సిన కొన్ని నిద్ర సమయంలో అలవాట్లు ఇక్కడ ఉన్నాయి. మీ జుట్టు మరియు చర్మానికి శాటిన్ లేదా సిల్క్ పిల్లో కవర్లు మంచివి మీ నిద్ర స్థానం ముఖ్యమైనది మీ దిండు కవర్లను తరచుగా మార్చండి మీ దిండు పొజిషన్లు తరచుగా మార్చండి, అలాగే మీ పిల్లో కవర్లు కాటన్ వి ఉపయోగించండి, తరచూ శుభ్రమైన మార్చుతుండండి. మీరు నిద్రపోయే ముందు ఉప్పగా ఉండే ఆహారాలు( సాల్ట్ ఫుడ్స్) మరియు ఆల్కహాల్ నుండి దూరంగా ఉండండి మీ జుట్టు మరియు చర్మానికి శాటిన్ లేదా సిల్క్ పిల్లో కవర్లు మంచివి శాటిన్ లేదా సిల్క్ పిల్లోకవర్లు మీ జుట్టు చిక్కుకుపోకుండా మరియు మీ చర్మం మడత పడకుండా చేస్తుంది. ఈ పదార్థం యొక్క మృదువైన నిర్మాణం మీ జుట్టు తంతువుల మధ్య తక్కువ ఘర్షణకు కారణ మవుతుంది. మీ చర్మంపై చాలా సున్నితంగా ఉంటుంది, తద్వారా చక్కటి గీతలు మరియు ముడతలు కనిపించకుండా నిరోధిం చడంలో సహాయపడుతుంది. మీ నైట్ క్రీమ్‌ను మర్చిపోవద్దు యాంటీ ఏజింగ్ చర్మ సంరక్షణ మీ 20 ఏళ్ళ మధ్యలో ఆదర్శంగా ప్రారంభం కావాలి.

మీరు నిద్రపోయేటప్పుడు మంచి నైట్ క్రీమ్‌ను అప్లై చేసేలా చూసు కోండి, ఎందుకంటే మీ చర్మం క్రీమ్‌లో ఉండే పోషకాలను రాత్రి సమయంలో మీ చర్మాన్ని రిపేర్ చేయడానికి ఉపయోగించుకుంటుంది. హైలు రోనిక్ ఆమ్లంతో నైట్ సీరం లేదా క్రీమ్‌ను అప్లై చేయండి, ఇది మీ చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది మరియు ముఖంలో సన్నటి గీతలను తగ్గిస్తుంది. మీ దిండు కవర్లను తరచుగా మార్చండి నైట్ క్రీములు మరియు సీరమ్‌లతో



మీరు ఎంత శ్రద్ధ తీసుకున్నా, మురికి పిల్లో కవర్లపై మీ తలపెట్టి విశ్రాంతి తీసుకుంటే, అది అన్ని కష్టాలను దూరం చేస్తుంది. మీరు ఇంట్లో పిల్లలు లేదా పెంపుడు జంతువులను కలిగి ఉంటే, ప్రతి కొన్ని రోజులకు మీ దిండు కవర్లు మార్చారని నిర్ధారించుకోండి. మీరు నిద్రపోయే ముందు ఉప్ప అధికంగా ఉండే ఆహారాలు మరియు ఆల్కహాల్ నుండి దూరంగా ఉండండి ఉప్పు అధికంగా తీసుకోవడం వల్ల మీ శరీరం నీటిని నిలుపుకుంటుంది, దీనివల్ల మీ కళ్ళు ఉబ్బినట్లు కనిపిస్తాయి. అధికంగా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మీ శరీరం డీహైడ్రేట్ అవుతుంది, దీనివల్ల మీ కంటి కింద ఉన్న చర్మం సాధారణం కంటే ముదురు రంగులో కనిపిస్తుంది. కాబట్టి మీరు పడుకునే ముందు వీటిని నివారించండి.



## 7వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన నాగార్జున రెడ్డి సతీమణి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో మార్కాపురం శాసనసభ్యులు కె.పి.నాగార్జునరెడ్డి 2024 వచ్చే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా శనివారం గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి ప్రతి ఇంటింటికి తిరిగి కె.పి.నాగార్జునరెడ్డికి మద్దతు తెలియజేసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు వేసి వేయించి భారీ మెజార్టీతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కో ఆప్షన్ న భ్యులు షేక్ మస్తాన్ వలి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బెల్లం రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాగుంటకు అభినందనలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మాజీ ఎంపీ గత 20 సంవత్సరాలుగా కనిగిరి త్రాగునీటి దాహార్తిని తీర్చిన మన పెద్దాయన శ్రీనివాసులు రెడ్డి, మా గుంట రాఘవ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం జిల్లా మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలకు బలమైన ఓటు బ్యాంకు వస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. హనుమంతునిపాడు మండలంలో పెద్దలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట రాఘవ రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి చేరిన శుభ సందర్భంగా హనుమంతునిపాడు టిడిపి నాయకులు మురహరి నరసయ్య, బలసాని కోటయ్య, తాతపూడి జోన్స్ కుమార్(బుజ్జి), మాసిపోగు ఎర్రయ్య తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొట్టి శ్రీరాములుకు ముత్తుముల నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాడు తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణాలను త్యజించిన అమరజీవి శ్రీరాములు అని, వారి ఆశయ సాధన కోసం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, రాష్ట్ర బీసీ కార్యదర్శి బైలడుగు బాలయ్య యాదవ్, మాజీ సర్పంచులు చెన్నబోయిన రామకృష్ణ యాదవ్, వలపపూరి ప్రసాద్, చేరెడ్డి జయరామిరెడ్డి, ఆవుల రాజగోపాల్, వైశ్య నాయకులు బి.వి.ఎస్. రమేష్, రాచర్ల మండల అధ్యక్షులు కటికే యోగానంద్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, కంచర్ల కిరణ్, వినుకొండ చిన్న, మహమ్మద్ జానీ, మౌలాలి, విష్ణు కుమార్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలు వాసి డా. రమేష్ కృష్ణకు కీర్తి పురస్కారం

### - 21న హైదరాబాద్‌లో ప్రముఖుల చేత పురస్కారం ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వివిధ కళారంగాలలో విశేష ప్రతిభకనపరచిన ఉభయ తెలుగురాష్ట్రాల వారికి కీర్తి పురస్కారములు ప్రదానం చేస్తుంది. ఒంగోలువాసి డా. రమేష్ కృష్ణకు ఈ సంవత్సరం ఆంధ్ర నాట్యంలో చేసిన కృషికిగాను ఈ పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కిషన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశం తెలియజేసింది. ఈ నెల 21వ తేదీన హైదరాబాద్‌లోని తెలుగు లలితకళాతో రణంలో ఒక ప్రత్యేక కార్యక్రమములో ఈ పురస్కారం ప్రదానం చేయబోతున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలియచేశారు. డా. రమేష్ కృష్ణగా కళాలోకానికి పరిచితులైన డా. రామచంద్రుని లక్ష్మి వెంకట రమేష్ గారు సాహిత్య, నృత్య, సాంస్కృతిక, అధ్యాపన, ప్రవచనాది వివిధ రంగాలలో నిష్ణాతులైన బహుముఖప్రజ్ఞాశాలి. గత 40 సంవత్సరాలుగా



దేశవిదేశాలలోని వివిధ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ఉపాధ్యాయునిగా, ప్రాచార్యునిగా సేవలం దిస్తూ ఉన్నారు. సంస్కృ తం, హిందీ, ప్రాచీన భారతీయచరిత్ర, సంస్కృతీ, పురాతత్వశాస్త్రం, ప్రజాపరిపాలన శాస్త్రాలలో స్నాతకోత్తర పట్టాలు, సాహిత్యరత్న, రాష్ట్రభాషాప్రవీణ, సంస్కృత పారీణాది పట్టాలు, హిందీ సాహిత్యంలో పరిశోధనకు గాను పి.హెచ్.డి.పట్టా పొంది విద్యారంగంలో బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. భరతకళాప్రపూర్ణ కోరాడ నరసింహరావుగారి ప్రశిష్యునిగా శ్రీమతి గౌరీ కృష్ణమూర్తి గారి వద్ద కూచిపూడి నృత్యకళను అభ్యసించి, పద్మశ్రీ డా. నటరాజ రామకృష్ణగారి శిష్యరికంలో ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యకళను అభ్యసించి దేశవిదేశాలలో వందలాది మంది శిష్యులను తయారుచేసారు. మస్కట్ లో ఆంధ్రనాట్య ప్రచారానికి ఎంతగానో దోహదపడ్డారు. వీరు ప్రధానంగా నృత్యకళాసంబంధమైన రచనలలో తమ గురువుగారి ప్రియశిష్యునిగా అభిమానం సంపాదించుకున్నారు. దాక్షిణా నృత్యకళా కా ఇతిహాస్,, ఆంధ్రనాట్య వంటి గ్రంథాలు హిందీ ఆంగ్ల భాషలలో రచించి కేవలం తెలుగు ప్రాంతాలలోనే కాక దేశం మొత్తం మన కళా వైభవాన్ని తెలుసుకుని విశ్వగవాక్షవీథులలో ఆంధ్రనాట్య సరస్వతీ వైభవాన్ని వీక్షింపచేసే ప్రయత్నం చేసారు. ప్రముఖ నాట్యాచార్యులు డా. కళాకృష్ణగారి ప్రోత్సాహంతో పేరిణి నృత్యకళను గురించి తెలుగులో పేరిణి దర్పణం అనే పేరుతొ ఒక పరిశోధనాత్మక గ్రంధాన్ని రచించి తమ గురువుగారికి నీరాజనాలు అర్పించారు. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖవారు ఏర్పాటు చేసిన పేరిణి కమిటీలో విశేష విషయజ్ఞునిగా కూడా తమ సేవలు అందిస్తున్నారు. వీరు ప్రస్తుతం ఒంగోలులోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రాచార్యునిగా వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, దూరదర్శన్, ఆస్తా, శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్, సుమన్ టి.వి. వంటి వివిధ మాధ్యమాల ద్వారా ఆధ్యాత్మిక ప్రవచనాలు కూడా అందిస్తూ, వివిధ పత్రికలకు తమ వ్యాసాలు, కథానికలు అందిస్తున్నారు.

## వైసిపిలో 'ఆ ' నలుగురు గా గుర్తింపు పొందిన నాయకులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: వైసిపి రాష్ట్ర అగ్ర నాయకులు, పార్లమెంటు సభ్యులు వైవి సుబ్బా రెడ్డిని శనివారం తన నివాసంలో ఆయన్ను ఏపీ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ భేగ్ మర్యాదా పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి కి షంషీర్ అలీభేగ్ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని వారిని కోరారు. తనకు ఎంతో కీలకమైన మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలను అప్పజెప్పడం చాల ఆనందంగా ఉందని, పార్టీ అభ్యర్థుల విజయం కోసం శాయు శక్తుల కృషి చేస్తానని షంషీర్ అలీభేగ్ అన్నారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డికి



మున్సిపల్ చైర్మన్ సీహెచ్. బాలమురళీకృష్ణ, రాష్ట్ర ఎమ్ ఎస్ ఎం ఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ లు శాలువ కప్పి బొకే అందజేసి ఘనంగా సన్మానించారు.

## పెద్దపల్లిపాలెం నుంచి 50కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

పెద్దపల్లిపాలెం మేజర్‌న్యూస్: పెద్దగంజాం మండలం పెద్దపల్లిపాలెం నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతమైన లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమన్నారు. భారీ మెజారిటీతో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రజలందరికీ సంక్షేమ పాలన అందిస్తామన్నారు. రాష్ట్రం ఐదేళ్లలో అభివృద్ధికి నోచుకోకపోగా వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వలలు, బోట్లు, పడవలు, ఐస్ బాక్సులు సబ్సిడీపై అందించామన్నారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. పార్టీలకతీతంగా గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పనిచేసామని గుర్తు చేశారు. పనిచేసే శక్తి ఉన్నవారందరికీ పని ఉండాలని పనికి



తగిన ఆదాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో కొల్లాటి సుబ్బారావు , కొల్లాటి బ్రహ్మయ్య, కనక శ్రీను, గోపి, బాలరాజు, సత్యనారాయణ, నాగరాజు, కృష్ణ, నాయుడు ఏడుకొండలు, వెంకటేష్, వాటిపల్లి ఆంజనేయులు, వీరస్వామి, పోలయ్య, వెంకట సుబ్బారావు, మీరా సాహెబ్ నాయుడు, నాయుడు సుబ్బారావు, వాటిపల్లి శ్రీను, దండుప్రోలు వెంకటేశ్వర్లు , పీత సునీత, వల్లభనేని ఆదెమ్మ, దుర్గ, లక్ష్మి, సాంబమ్మ, తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పీత భార్గవి ,మాజీ ఎంపీటీసీలు కొక్కిలిగడ్డ రాములు, షేర్ వెంకటేశ్వర్లు, నాయకులు దండుప్రోలు బాలరాజు, వాటుపల్లి ఏడుకొండలు వాటుపల్లి తిరుపాలు, సంకే శ్రీను, వాటిపల్లి గోపాలం పాల్గొన్నారు.

## ఒంగోలు బార్ అసోసియేషన్ ఎన్నికల నగారా

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ 2024-25 సంవత్సరపు నూతన కమిటీ ఎన్నికల ప్రక్రియ మొదలైంది. ఈ మేరకు ఎన్నికల అధికారి పి.వి.ఎస్. గుప్తా షెడ్యూలు ప్రకటించారు. ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, మహిళా ప్రతినిధి, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, గ్రంథా లయ కార్యదర్శి, ఖజానాధికారి, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి స్థానాలకు గానూ మార్చి 20న నామినేషన్లు స్వీకరిస్తారు. 21న పరిశీలిస్తారు. 22న ఉపసంహరణకు తుది గడువుగా నిర్దేశం చారు. 28న ఎన్నికలు నిర్వ హిస్తారు. ఎన్నికల నిర్వహణ అధికారులుగా పి.వి.శ్రీనివాస గుప్తా, కె.ఆర్.తిమోతిపాల్, డి.ఎస్.కె. చక్రవర్తి, బి.శ్రీనివాసరావు, ఎస్.కె. సంధానీలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సత్యశ్రీనివాసులు నియమించారు.

## క్విస్‌లో రక్తదాన శిబిరం

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో క్విస్ రోటార్ యాక్ట్ క్లబ్‌లు, క్విస్ ఎన్ఎస్ఎస్ యూనిట్ రిమ్స్ ఒంగోల్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ రక్తదాన శిబిరంలో క్విస్ ప్రిన్సిపాల్ డా.వై.వి.హనుమంతరావు, వైస్ చైర్మన్ డా.ఎన్.శ్రీగాయత్రి, చైర్మన్ డా.ఎన్.ఎస్. కల్యాణ్‌చక్రవర్తి విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయడం, ప్రాణాలను కాపాడడం మంచి సేవ అని ఆయన అన్నారు.

## పేస్‌లో ఘనంగా 16వ వార్షికోత్సవ వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ఇంజనీరింగ్ కాలేజీలో 16వ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థినీ విద్యార్థుల మధ్య ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రకాష్ రాజశేఖర్ హెడ్ స్టార్- ప్రెషర్ ప్రోగ్రాం- హెచ్ సి ఎల్ కంపెనీ, చెన్నై, హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కావలసిన స్కిల్స్ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భం గా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ 2008లో కేవలం 240 మంది విద్యార్థులతో ఇంజనీరింగ్ కాలేజ్‌ని ప్రారంభించామని కానీ నేడు 6,500 మంది విద్యార్థులకు విద్యా నిలయంగా మారి ప్రకాశం జిల్లాలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నదని దీనికి కారణం తమ విద్యా సంస్థ అందిస్తున్న ఉత్తమ విద్యా ప్రమాణాలు, నాణ్యమైన విద్యా బోధన అత్యధిక జీతంతో ప్లేస్మెంట్స్ కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి గారు మాట్లాడుతూ సంస్థ సాధించిన విజయాలు గురించి వివరిస్తూ, విద్యా నివేదికను అందించారు, అలాగే ప్రతి విద్యార్థి స్కిల్స్ అభివృద్ధి చేసుకొని కంపెనీలకు అనుగుణంగా టెక్నాలజీ నేర్చుకొని మంచి జీతాలతో ఉద్యోగాలు సంపాదించి మీ తల్లిదండ్రులకు కాలేజీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని మరియు విద్యా ర్థులు ఉషారైన డాన్సులతో స్టెప్పులతో, స్కిట్స్‌తో, కామెడీ సీన్లతో పాటలతో ఉరోతులూగిం చారు. ఈ కార్యక్రమం అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు, ఉత్తమ అధ్యాపకులకు, 10




సంవత్సరాలను పూర్తి చేసుకున్న అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఎం. రమణ బాబు, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ అప్పారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అకేష్ , డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఎవల్యూ షన్ డాక్టర్ టిఆర్ చైతన్య, వివిధ విభాగధిపతులు, అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.